# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 149 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 18 - సెప్టెంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948


## బుల్డోజర్ కూల్చివేతలు ఆపండి



'బుల్డోజర్ న్యాయ్' పేరుతో దేశంలో రాష్ట్రాల వారీగా చేపడుతున్న నివాసాలు, దేశంలో నివాసాల, ఇతర ఆస్తుల కూల్చివేతలకి సుప్రీంకోర్టు బ్రేకులు వేసింది.

న్యూఢిల్లీ : అక్రమ కట్టడాల పేరుతో దేశంలో నివాసాల, ఇతర ఆస్తుల కూల్చివేతలకి సుప్రీంకోర్టు

## రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమలులోకి రానున్న విషయం తెలిసిందే.



గత పాలసీ సెప్టెంబర్‌తో ముగుస్తుందని..

నూతన మద్యం పాలసీపై మంత్రివర్గ ఉపసంఘం చెప్పిన మాటలివే...

మద్యం షాపులను జిల్లా స్థాయి కమిటీలు చూసుకుంటాయని.. మిగతా..2లో

## మయన్మార్‌పై విరుచుకుపడ్డ యాగీ తుఫాను - 226మంది మృతి




యాగీ తుపాను మయన్మార్ పై విరుచు కుపడటంతో వరదలు పోటెత్తాయి.

77 మంది వరదలో గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది.

మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు

## ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్



లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి రాజీనామా లేఖను అందజేశారు.

వారం రోజుల్లో అతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం

ఈ నెల 26, 27వ తేదీల్లో జరిగే ప్రత్యేక అసెంబ్లి సమావేశాల్లో అతిశీ సీఎంగా ప్రమాణం చేస్తారని తెలిసింది.

ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు.

# ఎన్నికల హామీ అమలు దిశగా
# కూటమి సర్కారు కసరత్తు

బీసీ ప్రొటెక్షన్ యాక్టు రూపకల్పనకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ

బీసీ ప్రొటెక్షన్ చట్టం రూపకల్పనపై సీఎం ఆదేశాలు జారీ చేశారని మంత్రి సవిత వెల్లడించారు.

రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు విడుదలకు నిర్ణయం

కేంద్రం వాటా రూ. 133.78 కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా రూ. 89.18 కోట్లు విడుదలకు నిర్ణయం


వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో మరో ఎన్నికల హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. బీసీ ప్రొటెక్షన్ యాక్టు రూపకల్పనకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బీసీ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించనున్నామని, ఈ మేరకు బీసీ ప్రొటెక్షన్ చట్టం రూపకల్పనపై సీఎం ఆదేశాలు జారీ చేశారని మంత్రి సవిత వెల్లడించారు. చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెంచేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయించారన్నారు. వంద మందితో ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న మిగతా..2లో

## ఫలించిన 'కావడి' మంత్రం..!



ప్రకాశం బ్యారేజ్ వద్ద పైకి లేచిన బోటు..

నెమ్మదిగా ముందుకు లాగుతున్న కావడి బోట్లు..

నేటి సాయంత్రానికి ఒడ్డుకు చేర్చే అవకాశం

విజయవాడ, : 'కావడి' మంత్రం పనిచేస్తోంది. నీట మునిగిన బోటును పైకి లేపి.. నెమ్మదిగా ముందుకు కదిలిస్తోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద నీటిలో మునిగిన బోటును ఒడ్డుకు చేర్చడానికి ఇంజనీరింగ్ నిపుణులు అమలు చేస్తున్న కావడి విధానం కొంతమేరకు ఫలితాన్నిచ్చింది. సోమవారం మధ్యాహ్నం నుంచి ఈ ప్లాన్‌ను అమలు చేశారు. దుర్గాఘాట్‌కు అవతలి వైపు ఇనుప గడ్డర్లు అమర్చిన రెండు బోట్లను బ్యారేజ్ వద్దకు తీసుకొచ్చారు. నీటిలో మునిగిన బోటుకు చెరో పక్కన ఈ బోట్లను నిలిపారు. తర్వాత సీ లయన్ కంపెనీ డైవర్లు మునిగి ఉన్న బోటుకు రెండు వైపులా ఎనిమిది రోప్‌లు బిగించారు. వాటిని కావడి బోట్లపై ఉన్న ఇనుప గడ్డర్లకు లాక్ చేశారు. మిగతా..2లో

# ఏపీ కేబినెట్ భేటీ..
# ఏయే అంశాలపై చర్చిస్తారంటే.


వివరాలు 2లో..

అమరావతి, సెప్టెంబర్ 17: ఏపీ మంత్రివర్గ సమావేశం రేపు (బుధవారం) జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. మిగతా..2లో

కేబినెట్‌లో కొత్త మద్యం పాలసీకి మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది.

వరద సమయంలో అధికారులు పనితీరుపైనా కేబినెట్‌లో చర్చించి..

వచ్చే నెల 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమలు

ఉపసంఘం ప్రతిపాదనలపై కేబినెట్‌లో చర్చ జరుగనుంది.

ఈ నెల 20వ తారీకుతో

కూటమి ప్రభుత్వం

ఏర్పడి 100 రోజులు

రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ఏర్పడ్డ వరద నష్టంపైనా సమావేశంలో చర్చకు రానుంది.

## ఏపీకి మళ్ళీ వర్ష సూచన..




రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు

వర్షాలతో విసిగెత్తిన ఆంధ్ర ప్రజలకు ఈ వార్నింగ్ గుండెల్లో గుబులు

మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని,

ఆంధ్రప్రదేశ్‌ను ఇటీవల భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఒకదాని తర్వాత ఒకటిగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు

## మద్యం ప్రియులకు శుభవార్త..




కూటమి ప్రభుత్వం మాత్రం నూతన మద్యం పాలసీని తీసుకొచ్చేందుకు ప్రయత్నం

మద్యం ధరలు పెరగడంతో పేదలు గంజాయికి అలవాటు పడ్డారని..

అక్టోబర్ 01 నుంచి కొత్త విధానం అమలు

గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారు. మిగతా..2లో

# రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న సీఎం రేవంత్..

సీఎం పదవిని అడ్డం పెట్టుకొని రేవంత్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు

ప్రజాపాలన ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే మాట్లాడారని హరీష్‌రావు అన్నారు.

చిల్లర రాజకీయాలు మాని ప్రజలకు మంచిపాలన అందించాలని


వివరాలు 2లో..

మెదక్ జిల్లా: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మాని ప్రజలకు మంచిపాలన అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు కోరారు. సీఎం రేవంత్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారో.. కీడు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసమే రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.

కేసీఆర్ సీఎం కాగానే మొదటి నెలలోనే రూ.2 వేల పింఛన్ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. నేడు రాష్ట్రం దివాళా అంటూ తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని ధ్వజమెత్తారు. 'రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీస్తే నువ్వు తీసుకున్న గోతిలో నువ్వే పడుతావు' అని హరీష్‌రావు హెచ్చరించారు.

## రాష్ట్రంలో పాలనే లేదు..

సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినం అట: కేటీఆర్



రూ.2500 ఎప్పుడిస్తారని ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని చెప్పారు.

రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.

రైతు భరోసా, పింఛన్ ఎప్పుడిస్తారన్నారు.

హైదరాబాద్: ఎంతోమంది పోరాటం వల్ల స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులాలు, మిగతా..2లో

ప్రధాని మోదీ పొలిటికల్ జర్నీ సూపర్..

రాజకీయాల్లో ఇందుకు సరైన ఉదాహరణగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నిలుస్తారు.

సెప్టెంబరు 17న ఆయన 74వ పుట్టిన రోజు జరుపుకొంటున్నారు.

చిన్న వయస్సులోనే ఆయన రాజకీయ జీవితం ప్రారంభమైంది.

ప్రచారంలో తాను చేసిన అభివృద్ధి, సుపరిపాలన, అవినీతి నిరోధక వాగ్దానాలపై దృష్టి సారించారు.

# దేశ రాజకీయాలపై చెరగని ముద్ర..


వివరాలు 2లో..

అన్ని రంగాల్లో సాధారణ కుటుంబంలో జన్మించి, దేశం గర్వించే స్థాయికి ఎదిగిన వ్యక్తులు ఉంటారు. రాజకీయాల్లో ఇందుకు సరైన ఉదాహరణగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ నిలుస్తారు. గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో టీ అమ్మడం నుంచి భారతదేశానికి సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన మంత్రి అయ్యే వరకు మోదీ దేశ రాజకీయాలపై శాశ్వత ప్రభావాన్ని చూపారు. ఈ రోజు సెప్టెంబరు 17న ఆయన 74వ పుట్టిన రోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన జీవితంలోని కీలక అంశాలను తెలుసుకుందాం.

ప్రారంభ రాజకీయ జీవితం

మోదీ యుక్తవయస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో చేరారు.

## మయన్మార్‌పై విరుచుకుపడ్డ యాగీ తుఫాను - 226మంది మృతి

మొదటి పేజి తరువాయి

మయన్మార్ : భారీ వర్షాలతో మయన్మార్ వణికిపోతుంది. యాగీ తుపాను మయన్మార్ పై విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది వరదలో గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇండ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐ.రా.స తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది.

5 లక్షలమంది సంక్షోభంతో అల్లాడుతున్నారు : ఐరాస

ఈ సంక్షోభం మయన్మార్‌లో ప్రజల కష్టాలను మరింతగా పెంచింది. 2021లో మిలటరీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మిలియన్ల మంది ప్రజలు మూడు సంవత్సరాలకు పైగా యుద్ధంలో బాధపడ్డారు. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమవ్వడంతోపాటు రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా దెబ్బతింది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు ఆహారం, తాగునీరు, సరైన ఆశ్రయం లేక అల్లాడుతున్నట్లు ఐరాస తెలిపింది. రహదారుల వంటి మౌలిక సౌకర్యాలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని పేర్కొంది. వియత్నాం, థాయ్ లాండ్, లావోస్‌లలోనూ యాగీ తుపాను విధ్వంసం సృష్టించింది. ఒక్క వియత్నాంలోనే 300 మంది చనిపోయారు.

## బుల్డోజర్ కూల్చివేతలు ఆపండి

మొదటి పేజి తరువాయి

'బుల్డోజర్ న్యాయ్' పేరుతో దేశంలో రాష్ట్రాల వారీగా చేపడుతున్న నివాసాలు, ఇతర ప్రైవేట్ ఆస్తుల కూల్చివేతలను నిలిపివేయాలని ఆదేశించింది. జస్టిస్ బి.ఆర్.గవై, జస్టిస్ కె.విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తమ అనుమతి లేకుండా ఎటువంటి కూల్చివేతలు ఉండకూడదని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు చట్టబద్ధంగా మంజూరు చేయబడిన కూల్చివేతలపై ప్రభావం చూపుతాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. తదుపరి విచారణ వరకు కూల్చివేతలను నిలిపివేయడంతో ఆకాశం ఊడి కిందపడదని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. కీర్తికోసం, ఇతరులను ఆకర్షించేందుకు బుల్డోజర్ కూల్చివేతలు చేపడుతున్నట్లు ఉందని జస్టిస్ కె.వి.విశ్వనాథన్ మండిపడ్డారు. స్పష్టమైన నిబంధనలు జారీ చేసేవరకు కూల్చివేతలపై నిషేధం విధించాల్సిన సమయమిదని జస్టిస్ గవై వ్యాఖ్యానించారు. తదుపరి విచారణను ధర్మాసనం అక్టోబర్ 1కి వాయిదా వేసింది. కూల్చివేతలపై అదనపు చట్టపరమైన ఆదేశాలు, మార్గదర్శకాలు కోరుతూ జమియాత్ ఉలేమా -ఇ- హింద్ దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది.

## రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమలులోకి రానున్న విషయం తెలిసిందే.

మొదటి పేజి తరువాయి

అమరావతి, సెప్టెంబర్ 17: వచ్చే నెల (అక్టోబర్) 1వ తారీఖు నుంచి రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమలులోకి రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో నూతన ఎక్సైజ్ పాలసీపై మంత్రి వర్గ ఉపసంఘం మీడియా సమావేశం నిర్వహించింది. కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్, కొండపల్లి శ్రీనివాస్‌ల సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ.. సామాన్యుడికి అందుబాటులో ఉండేలా ఓ ప్రత్యేక బ్రాండ్‌ను తీసుకొస్తున్నామని అన్నారు. టూరిజం పాలసీలో 3, 4 నక్షత్రాల హొటళ్లలో అధికంగా వసూలు చేస్తున్నారనే రోపణలు వచ్చాయన్నారు. వాటిని ఎక్సైజ్, టూరిజం డిపార్టమెంట్‌లు కలిసి కుర్చోని సరిచేయనున్నామని తెలిపారు.

ఆ యువకుడు తోపు.. ఎందుకంటే

జనాభా ఎక్కవగా ఉన్న సిటీలలో స్మార్ట్ స్టోర్‌ల ద్వారా మద్యాన్ని అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. మద్యం షాపులను జిల్లా స్థాయి కమిటీలు చూసుకుంటాయని.. సిండికేట్ కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో బిగ్గెస్ట్ సిండికేట్ లీడర్ జగన్మోహన్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 10శాతం షాపులు కల్లుగీత కార్మికులకు ఇస్తున్నామన్నారు. గత పాలసీ సెప్టెంబర్‌తో ముగుస్తుందని.. దీనిలో భాగంగానే ప్రభుత్వ షాపులు వస్తాయా, ప్రైవేటా రేపు (బుధవారం) తేలుతుందని....కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నాయకులు డిస్టలరీలు కబ్జా చేశారని.. మద్యంపై పన్నులను కూడా సమీక్షిస్తామని మంత్రి కొల్లురవీంద్ర తెలిపారు.

## మద్యం ప్రియులకు శుభవార్త..

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వ హయాంలో మద్యం ధరలు విపరీతంగా పెరిగాయని ప్రజలు పేర్కొంటున్న విషయం తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం నూతన మద్యం పాలసీని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుంది. సీఎం చంద్రబాబు తో సచివాలయం వేదికగా ఇవాళ మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయింది. ఈ నేపథ్యంలో వారు కీలక నిర్ణయం తీసుకునన్నరు. బుధవారం కొత్త మద్యం పాలసీని కేబినెట్ ఎదుట ప్రవేవపెట్టబోతున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 01వ తేదీ నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీ విధానం తీసుకొచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్టు తెలిపారు. మరో ఆరు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించినట్టు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారు. మద్యం ధరలు పెరగడంతో పేదలు గంజాయికి అలవాటు పడ్డారని.. తక్కువ ధరకే మద్యం ఇస్తామని పేర్కొన్నారు. పలు మార్పులు, చేర్పులతో పాటు తదుపరి కార్యచరణ పై మంత్రి వర్గ ఉప సంఘానికి సీఎం చంద్రబాబు కొన్ని సూచనలు చేసినట్టు సమాచారం.

## ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ శాసన సభాపక్ష నేతగా అతిశీని ఎంపిక చేశామని ఎల్జీకి వివరించారు. వారం రోజుల్లో అతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. అప్పటివరకు అరవింద్ కేజ్రీవాల్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తారు. లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ ఇటీవల బెయిల్ మీద బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. ఈ రోజు సీఎం పదవికి రిజైన్ చేశారు.

వారంలో సీఎంగా ప్రమాణం

వారం రోజుల్లో అతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నెల 26, 27వ తేదీల్లో జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో అతిశీ సీఎంగా ప్రమాణం చేస్తారని తెలిసింది. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు. ఆ ప్రయత్నాలను ఆమ్ ఆద్మీ పార్టీ భగ్నం చేసింది అని ఆప్ నేత గోపాల్ రాయ్ స్పష్టం చేశారు.

కేజ్రీవాల్ ప్రతీన

## రాష్ట్రంలో పాలనే లేదు..

మొదటి పేజి తరువాయి

మతాలకు అతీతంగా తెలంగాణ ప్రజలు ఉంటారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తున్నారని.. రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రైతు భరోసా, పింఛన్ ఎప్పుడిస్తారన్నారు. రూ.2500 ఎప్పుడిస్తారని ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు దెబ్బతిన్నారని విమర్శించారు. ఒక్క నెలలో 30 హత్యలు అయ్యాయని పత్రికలు రాస్తున్నాయని చెప్పారు. హోం మంత్రిని పెట్టి శాంతిభద్రతలు కాపాడాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలం ముందు పెట్టుకుందాం అనుకుంటే అక్కడ రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టాడు.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టాడన్నారు. కంప్యూటర్‌ను రాజీవ్‌గాంధీ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి అంటున్నారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నాడు.. కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుంది. మీకు తెలియదు, ఎవరైనా చెప్తే వినవంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలనే లేదు.. సెప్టెంబర్ 17ను ప్రజాపాలన అంటున్నాడని విమర్శించారు. ఇకనైనా పరిపాలనపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. ఇచ్చిన 420 హామీలను నెరవేర్చే వరకు మిమ్మల్ని వదిలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు పంపిస్తామన్నారు.

## ఫలించిన 'కావడి' మంత్రం..!

మొదటి పేజి తరువాయి

అనంతరం ఈ బోట్ల బరువును పెంచడానికి నదిలోని నీటిని లోడ్ చేశారు. దీంతో ఈ రెండు బోట్లు కాస్త నీటిలోకి దిగాయి. తర్వాత ఈ బోట్లలో ఉన్న నీటిని మొత్తం మోటార్ల ద్వారా తోడేశారు. అప్పుడు బోట్లు పైకి లేచాయి. అదే సమయంలో వాటితోపాటు నీటిలో మునిగిన బోటు ఒక భాగం కూడా పైకి లేచింది. తర్వాత రెండు బోట్లను నెమ్మదిగా ముందు కదిలించారు. ఈ క్రమంలో నీట మునిగిన బోటు కాస్త ముందుకు వచ్చింది. ఈలోగా చీకటి పడడంతో ఆపరేషన్‌ను నిలుపుదల చేశారు. మంగళవారం ఉదయం నుంచి మళ్లీ బోటును లాగడం ప్రారంభిస్తారు. మునిగిన బోటు ఒడ్డుకు చేర్చడానికి మరో రోజు పట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఎన్నికల హామీ అమలు దిశగా కూటమి సర్కారు కసరత్తు

మొదటి పేజి తరువాయి



రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు విడుదలకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రూ.20.52 కోట్ల కాస్మొటిక్ ఛార్జీల బకాయిల విడుదల నిర్ణయం తీసుకున్నామన్నారు. వసతి గృహాల్లో సాధారణ మరమ్మతులకు రూ.10 కోట్లు.. వసతి గృహ విద్యార్థులకు వ్యక్తిగతంగా ఇస్తున్న ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, బెడ్డింగ్ మెటిరీయిల్ కోసం రూ.25 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. హాస్టల్‌లో డిజిటిల్ కంటెంట్‌తో విద్యా ప్రమాణాల పెంపుదలకు ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం జరిగిందన్నారు. ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల నిమిత్తం కేంద్రం వాటా రూ. 133.78 కోట్లతో పాటు రాష్ట్ర వాటాగా రూ. 89.18 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఎన్టీఆర్ విదేశీ విద్యాపథకం కింద నాణ్యమైన విదేశీ విద్యా సంస్థల్లో అత్యధిక మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం పునరుద్ధరణకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పీజీ వైద్య విద్యలో ఇన్‌సర్వీస్ రిజర్వేషన్‌పై రేపు చర్చలు

చిత్తూరు, శ్రీకాకుళం, కర్నూలులో అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ భవనాల నిర్మాణానికి రూ. 8 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. మిగిలిన 23 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ల నిర్మాణానికి స్థలాలు గుర్తించి నిర్మాణాలు చేపడతామని మంత్రి సవిత పేర్కొన్నారు. బీసీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలపై నివేదికను కోరుతున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల బలోపేతానికి రూ.10 కోట్లు విడుదల చేస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ పునర్వవస్థీకరించి.. బీసీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు. కమ్యూనిటీల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. బీసీ ఉప కులాలు ఎక్కడెక్కడ నివసిస్తున్నారువారి వృత్తులేంటి.. వారి తలసరి ఆదాయమెంత..? వంటి వివరాలకు సమగ్ర సర్వే చేస్తాం ఈ సర్వే ఆధారంగా వారి ఆర్థిక పరిస్థితికి సమగ్ర కార్యాచరణ, ప్రణాళికలు సిద్ధం చేస్తామని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. "జాతీయ బీసీ కార్పొరేషన్ నుంచి ఏటా రూ.100 కోట్లు రాబట్టడానికి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తాం. బీసీ నుంచి పారిశ్రామిక వేత్తలు వచ్చే విధంగా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపేలా ను రూపొందిస్తాం. బీసీ-ఏలో ఉన్న అత్యంత వెనుకబడిన కులాల అభివృద్ధికి అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తాం. బీసీల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచి పీఎం-విశ్వకర్మ పథకం వర్తింపజేసేలా చర్యలు. రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు. సీసీ కెమెరాలను ఆర్టీజీఎస్‌కు అనుసంధానం చేసి.. మోనిటరింగ్ చేస్తాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న 4 రెసిడెన్షియల్ స్కూళ్లు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సంలోనే వినియోగంలోకి తెస్తాం.. ఇందుకోసం రూ.75 కోట్లు విడుదల చేస్తున్నాం. రాష్ట్రంలో 5 చోట్ల ఫ్యాకల్టీ డవలప్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన గురుకుల విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కోర్సులు నేర్పిస్తాం. కులాల వారీగా తలసరి ఆదాయం ఆధారంగా బీపీఎల్ కుటుంబాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి సమగ్ర ప్రణాళి రూపొందిస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో 68 కాపు భవనాలకు అనుమతు మంజారు చేయగా, వాటిలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన 2 భవనాలను పూర్తి చేయడానికి రూ.2.36 కోట్లు విడుదల చేయడానికి నిర్ణయం తీసుకున్నాం.మిగిలిన 66 కాపు భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందిస్తాం." అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# దేశ రాజకీయాలపై చెరగని ముద్ర..

మొదటి పేజి తరువాయి

అప్పటి నుంచి చిన్న వయస్సులోనే ఆయన రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1980ల చివరలో బీజేపీలో చేరినప్పటి నుంచి రాజకీయాల్లో మోదీ ఎదుగుదల ప్రారంభమైంది. ఆయన ఆర్గనైజేషనల్ స్కిల్స్, శక్తివంతమైన ప్రసంగాలు, త్వరగా పార్టీలో ప్రభావవంతమైన వ్యక్తిగా మార్చాయి. 1992లో ఒక ముఖ్యమైన క్షణం వచ్చింది. మోదీ బీజేపీ ఏక్తా యాత్రలో కీలక పాత్ర పోషించారు. ఇది జాతీయ ఐక్యతను పెంపొందించే ర్యాలీ. తీవ్రవాదం మధ్య కాశ్మీర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించడంతో ర్యాలీ ముగిసింది.

గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ

2001లో విధ్వంసకర భూకంపం తర్వాత నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. రాష్ట్రాన్ని వేగంగా పునర్నిర్మించడంలో మోదీ ప్రభుత్వం విజయవంతమైంది. ఆయన నాయకత్వానికి త్వరగా గుర్తింపు లభించింది. మోదీ పదవీకాలంలో గుజరాత్ గణనీయమైన ఆర్థిక వృద్ధి సాధించింది. రాష్ట్రానికి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించిన వ్యాపార శిఖరాగ్ర సమావేశాలకు ఆయన నాయకత్వం వహించారు. వ్యతిరేకత ఉన్నప్పటికీ సర్దార్ సరోవర్ డ్యామ్ విస్తరణ సహా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టారు. కచ్ వంటి గతంలో ప్రవేశించలేని ప్రాంతాలను కూడా పర్యాటక కేంద్రంగా మార్చారు. ఈ విజయాలు ఆర్థిక పురోగతిని నడిపించగల నాయకుడిగా అతని ఇమేజ్‌ని నిర్మించడంలో సహాయపడింది. జాతీయ స్థాయికి వెళ్లడానికి బలమైన వేదికను ఏర్పాటు చేసింది.

### భారత ప్రధానమంత్రిగా అవకాశం

నరేంద్ర మోదీ భారత ప్రధాని అయ్యే ప్రయాణం ఒక్కరోజులో జరిగింది కాదు. ఆయన 2014 సాధారణ ఎన్నికలకు కొన్ని సంవత్సరాల ముందే భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడానికి సిద్ధమయ్యారు. భారతదేశం అంతటా చాలా ప్రాంతాల్లో ప్రజలను ఉద్దేశించి హిందీ(ఎక్కువ మందికి అర్థమయ్యే భాష)లో ప్రసంగాలు చేశారు. గుజరాత్‌కు మించి తన ఆకర్షణను పెంచుకున్నారు. 2013లో మోదీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున కౌంటర్ స్పీచ్ చేయడం ద్వారా సాహసోపేతమైన చర్య తీసుకున్నారు. దేశాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్న జాతీయ నాయకుడిగా తనను తాను నిలబెట్టుకున్నారు. ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వాన్ని కుదిపేసిన వివిధ కుంభకోణాలను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రచారంలో తాను చేసిన అభివృద్ధి, సుపరిపాలన, అవినీతి నిరోధక వాగ్దానాలపై దృష్టి సారించారు. 2013 సెప్టెంబరు 13న బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రధానమంత్రి అభ్యర్థిగా మోదీని అధికారికంగా ప్రకటించారు.

ప్రధానిగా ఎన్నిక

2014లో మొదటిసారి ప్రధానమంత్రి అయ్యారు. 2019లో కూడా బీజేపీకి ఘన విజయం అందజేశారు. ప్రస్తుతం 2024లో కూడా ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకొచ్చారు. ఈ కాలంలో బీజేపీ చేసిన అనేక దీర్ఘకాల వాగ్దానాలను మోదీ నెరవేర్చారు. వాటిలో కొన్ని ముఖ్యమైనవి.. ఆర్టికల్ 370 రద్దు: 2019లో మోదీ ప్రభుత్వం జమ్మూ, కాశ్మీర్‌కు ప్రత్యేక హోదాను తొలగించి, దాన్ని పూర్తిగా భారతదేశంతో కలుపుకుంది. రామ మందిరం: అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి అయింది. బీజేపీ, దాని మద్దతుదారుల చిరకాల డిమాండ్ నెరవేరింది. ట్రిపుల్ తలాక్: ముస్లిం సమాజంలో మహిళల హక్కుల కోసం ఒక ముఖ్యమైన దశ అయిన ట్రిపుల్ తలాక్ ఆచారాన్ని మోదీ ప్రభుత్వం నేరంగా పరిగణించింది. జీఎం భారతదేశ పన్ను వ్యవస్థల్లోని వివిధ రకాల పన్నులను ఒక్క గొడుగు కొందకు తీసుకొచ్చారు. కీలక సంస్కరణ ని మోదీ ప్రభుత్వం ఆమోదించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు: 2023లో లోక్‌సభ (పార్లమెంటు దిగువ సభ), రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రస్తుత మూడో టర్మ్‌లో మోదీ అత్యంత ప్రతిష్టాత్మకమైన లక్ష్యాల్లో ఒకటి వన్ నేషన్, వన్ పోల్. భారతదేశం అంతటా ఏకకాలంలో ఎన్నికల క్రతువు ముగిసేలా మార్పులు తీసుకురానున్నారు.

ఎదురైన సవాళ్లు

మోదీ అధికారంలో ఉన్నంత కాలం ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. 2016లో అధిక-విలువైన కరెన్సీని రద్దు చేయాలనే నిర్ణయం జనాభాలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. అయినా ఇప్పటికీ ఉత్తరప్రదేశ్ సహా కీలక రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీని విజయపథంలో నడిపించారు. కష్టతరమైన సంస్కరణల ద్వారా కూడా ఓటర్లతో కనెక్ట్ అయ్యే మోదీ సామర్థ్యం, అతని గొప్ప రాజకీయ బలాల్లో ఒకటి. అంతర్జాతీయంగా, విదేశాంగ విధానం, దేశ రాజకీయాల మధ్య ఉన్న రేఖలను మోదీ చెరిపేశారు. యునైటెడ్ స్టేట్స్‌లో ' వంటి కార్యక్రమాల్లో భారతీయ ప్రవాసులకు చేరువయ్యారు. దీంతో భారతీయ ఓటర్లలో కూడా పాపులారిటీ పెరిగింది. మోదీ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికపై భారత్ బలపడింది. చంద్రయాన్ 3 విజయవంతం కావడం, 2023లో 20 సమ్మిట్‌ను భారతదేశం నిర్వహించడం వంటి కీలక మైలురాళ్లు ఉన్నాయి.

అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యం

నరేంద్ర మోదీ దార్శనికత వర్తమానానికి మించి విస్తరించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047కి వందేళ్లు పూర్తవుతాయి. ఆ సమయానికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆర్థికంగా, సైనికపరంగా, సాంకేతికంగా అన్ని రంగాల్లో భారత్‌ను ప్రపంచ శక్తి కేంద్రంగా మార్చడంపై మోదీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# ఏపీకి మళ్ళీ వర్ష సూచన..

మొదటి పేజి తరువాయి

కాస్తా వాయుంగాడులగా మారుతుండటంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతం రికార్డు స్థాయిలో నమోదైంది. కాగా రానున్న మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురవనున్నాయని కేంద్ర వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. వర్షాలతో విసిగెత్తిన ఆంధ్ర ప్రజలకు ఈ వార్నింగ్ గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. మళ్ళీ వరదలు తప్పవా అన్న చర్యలకు బీజం వేస్తున్నాయిన ఈ హెచ్చరికలు. ఈ సారైనా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ప్రజలకు వరదల నుంచి కాపాడుతుందా? సురక్షిత ప్రాంతాలకు తరలిస్తుందా? అన్న ప్రశ్నలు కూడా వెల్లువెత్తుతున్నాయి. కాగా ప్రజలు నిశ్చింతగా ఉండాలని, ఎటువంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ఇదే విషయాన్ని అమరావతి వాతావరణ కేంద్రం కూడా ప్రకటించింది. సముద్ర మట్టం దగ్గర రుతుపవన ద్రోణి ఉందని, అది డెహ్రాడూన్, ఒర్రై మీదుగా వాయుగుండం కేంద్రం గుండా ఈశాన్య ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, గోపాల్‌పూర్‌లో పశ్చిమ బంగాళాఖాతానికి ఆగ్నేయ దిశగా కొనసాగుతోందని తెలిపింది.

కోస్తాంధ్రలో భారీ వర్షాలు..

ఈ రుతుపవన ద్రోణి కారణంగా ఆంధ్రప్రదేశ్, యానాం ప్రాంతాల్లో దిగువ ట్రోపో ఆవరణంలో నైతురు, వాయువ్య దిశగా గాలులు వీయనున్నాయని, వీటి ప్రభావంతోనే ఆంధ్రప్రదేశ్‌లోని




పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అమరావతి వాతావరణ శాఖ పేర్కొంది. ఈ గాలుల ప్రభావం వల్ల ఉత్తర కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. రాయలసీమలో కూడా ఈ మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, వరదలు వచ్చేటంత వర్షాలు కురిసే అవకాశాలు అత్యల్పంగా ఉన్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

ఇంకా కొనసాగుతున్న సహాయక చర్యలు

ఇదిలా ఉంటే సెప్టెంబర్ నెల ప్రారంభంలో భారీ కురిసిన వర్షాల కారణంగా వచ్చిన వరదలతో విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా అతలాకుతలమైంది. లక్షల మంది ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారికి ప్రభుత్వం అన్ని విధాల సహాయక చర్యలు అందిస్తోంది. వాహనాల బీమా, మరమ్మతుల దగ్గర నుంచిచ ఇళ్లు శుభ్రం చేసే పనులను కూడా ప్రభుత్వం చేపట్టింది. వరద బాధితులకు అందిస్తున్న సహాయక చర్యలు విజయవాడ సహా ఎన్‌టీఆర్ జిల్లాల్లో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. వరద బాధితులకు అందించే ఆర్థిక సహాయంపై సీఎం చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంతో చర్చలు చేస్తున్నారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రాథమికంగా ఎకరాకు రూ.10 వేల చొప్పున అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# రేపే ఏపీ కేబినెట్ భేటీ.. ఏయే అంశాలపై చర్చిస్తారంటే.

మొదటి పేజి తరువాయి

రేపు ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం జరుగనుంది. కేబినెట్‌లో కొత్త మద్యం పాలసీకి మంత్రివర్గం ఆమోద ముద్ర వేయనుంది. వచ్చే నెల 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమలుపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. మద్యం పాలసీపై తమ ప్రతిపాదనలను కేబినెట్ ముందు మంత్రివర్గ ఉపసంఘం ఉంచనుంది. ఉపసంఘం ప్రతిపాదనలపై కేబినెట్‌లో చర్చ జరుగనుంది. అనంతరం నూతన మద్యం పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

దేశంలో మొదటిసారిగా గల్ఫ్ మృతులకు పరిహారం!

విజయవాడలోని అజిత్ సింగ్ నగర్, జక్కంపూడి, వాంబే కాలనీ, కండ్రిక, వైఎస్ఆర్ కాలనీ, నందమూరి నగర్, రాజరాజేశ్వరి పేట, భవానీ నగర్, ఊర్మిళానగర్‌తో పాటు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో ఏర్పడ్డ వరద నష్టంపైనా సమావేశంలో చర్చకు రానుంది.



వరదసహాయం, పంటనష్టంకు ఇచ్చే పరిహారంపై కేంద్రం నుంచి అందే సహాయంపైనా కేబినెట్‌లో చర్చించనున్నారు. ఈ నెల 20వ తారీకుతో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కానుండడంతో ఈ అంశంపై మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావనకు రానుంది. వివిధ శాఖలు తమ వందరోజుల ప్రణాళికల ఫలితాలపైనా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. వివిధ మంత్రిత్వ శాఖలు ఇచ్చే నివేదికలపైన కూడా చర్చ జరుగనుంది.

అభివృద్ధిలో తెలంగాణ ముందుకెళ్లాలని ఆకాంక్షిస్తూ..

వరద బాధితులకు సహాయంపై రేపు కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. వంద రోజుల పాలనలో మంత్రుల గ్రాఫ్‌ను వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు అందించనున్నారు. జనసేన మంత్రుల గ్రాఫ్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సీఎం ఇవ్వనున్నారు. వరద సహాయక చర్యలలో ముఖ్యమంత్రి, మంత్రులు పనిచేసిన తీరును కేబినెట్ అభినందించనుంది. వరద సమయంలో అధికారులు పనితీరుపైనా కేబినెట్‌లో చర్చించి.. వారిని మంత్రి మండలి అభినందించనుంది. బుడమేరు గండ్లు పూడ్చడంలో మంత్రి రామానాయుడు, లోకేష్, అధికారులు చేసిన కృషిపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న సీఎం రేవంత్..

సీఎం పదవిని అడ్డం పెట్టుకొని రేవంత్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు చేశారు.

చరిత్రలో 1948, సెప్టెంబర్ 17 గురించి డిప్యూటీ సీఎం ఏం చెప్పారంటే...

ఆర్థిక సంఘాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు...

రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా రేవంత్‌రెడ్డి లాగా వ్యవహరించలేదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో హరీష్‌రావు ఈరోజు(మంగళవారం) మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే మాట్లాడారని హరీష్‌రావు అన్నారు. ఆర్థిక సంఘాన్ని తప్పుదోవ పట్టించేందుకు బురద జల్లుతున్నారని హరీష్‌రావు ఆరోపణలు చేశారు. 100 రోజుల్లో రేవంత్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమే హైడ్రా..

రుణమాఫీపై మోసం...

డిసెంబర్9న రైతులకు పూర్తిగా రుణమాఫీ చేస్తామని మోసం చేశారని హరీష్‌రావు అన్నారు. కేసీఆర్ సీఎం కాగానే మొదటి నెలలోనే రూ.2 వేల పింఛన్ ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. 2024 మార్చి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులను.. బీఆర్ఎస్ ప్రభుత్వం మీద నెట్టేస్తున్నారని హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సర్కార్ తీసుకున్న అప్పు రూ 4.26 లక్షల కోట్లు అని తానే గతంలో చెప్పానని హరీష్‌రావు గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేమో రూ .7 లక్షల అప్పు రాష్ట్రంపై ఉందని చెబుతున్నారని హరీష్‌రావు అన్నారు.

వాళ్ల మెప్పు కోసమే రాజీవ్ విగ్రహ స్థాపన

హామీల అమల్లో విఫలం..

నేడు రాష్ట్రం దివాళా అంటూ తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చుతున్నారని ధ్వజమెత్తారు. 'రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీస్తే నువ్వు తీసుకున్న గోతిలో నువ్వే పడుతావు' అని హరీష్‌రావు హెచ్చరించారు. రాష్ట్ర భవిష్యత్ కంటే నీకు రాజకీయాలే ముఖ్యమయ్యాయా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్‌ను తిట్టడమే సీఎం రేవంత్ పరమావధిగా పెట్టుకున్నారని హరీష్‌రావు విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టలల్లో విద్యార్థులు సమస్యలతో సతమతం అవుతున్నారని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ 74 జన్మదిన వేడుకలు



రేపల్లె సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : దేశ ప్రధానీ నరేంద్ర మోడీ 74 వ జన్మదిన వేడుకలను నిజాంపట్నం మండలం కూచినపూడిలో ఘనంగా నిర్వహించారు.కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు.దేశంలోని గిరిజనులు, దళితులు, పేదలు, మహిళల అభివృద్ధికి మోడీ ఎంతగానో కృషి చేస్తున్నారని బిజెపి నాయకులు కొనియాడారు. మోడీ అవిశ్రాంతమైన కృషి, పట్టుదల, దూరదృష్టి వలన దేశప్రజల జీవితాల్లో ఎన్నో మార్పులు వచ్చాయని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూసేలా దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని కొనియాడారు. ప్రధాని మోడీ ప్రతీ క్షణాన్ని దేశానికి, దేశ ప్రజలకు అంకితం చేస్తూ విజయవంతమైన ప్రధానిగా నిలిచారని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరికీ ప్రధాని మోడీ నాయకత్వం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు రమేష్ పిన్ని సాంబశివరావు, జై రామకృష్ణ రఘువందన...తెదేపా కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు...

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం...!!

### వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని, సామాన్య ప్రజలకు అభివృద్ధి పలాలు అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ ముందుకు వెళ్తుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా, వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించి... వికారాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలన గురించి తమ అమూల్యమైన సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి , ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి , అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్ తో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ పాల్గొన్నారు.

## పులుమామిడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం..!!

### జెండాను ఆవిష్కరించిన గ్రామ ప్రత్యేక అధికారి ప్రియదర్శిని..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 1948 సెప్టెంబర్ 17న రాచరికం అంతమై భారత యూనియన్ లో విలీనం కావడంతో తెలంగాణ గడ్డపై ప్రజాస్వామిక ప్రస్థానం



ప్రారంభమైందని గ్రామం ప్రత్యేక అధికారి ప్రియదర్శిని పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ జయకేతనమంటూ అధికారిక గీతంతో తెలంగాణ తల్లిని సమున్నతంగా గౌరవించుకోవడం గర్వకారణమని తెలిపారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మాట్లాడుతూప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రజాప్రభుత్వం కొనసాగిస్తుందని అందుకే 1948 సెప్టెంబర్ 17న ఆచరితం అంతమైన భారత యూనియన్ లో విలీనం కావడంతో తెలంగాణ గడ్డపై ప్రజాస్వామ్య ప్రస్తుతం ప్రధానమైనదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఆర్ గ్యారంటీలు ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కార్యక్రమంలో అభయస్థ కార్యక్రమం అమలు చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా మహాలక్ష్మి అమలు అవుతున్న శుభ సందర్భంగా 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్లు అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలుచేస్తుందని అన్నారు ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారత ముఖ్యంగా దరిద్ర రేఖకు దిగువనం ఉన్న వారి పై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్య రహిత పంట మధ్యమాన్ని అందించడం జరిగింది ఈ సందర్భంగా గ్యాస్ 500 కు ఎల్పిజి సిలిండర్ సబ్సిడీ అమ్మను అయిందని నేను నియమక పత్రాన్ని గ్యాస్ సిలిండర్ నియమిస్తున్న గాయత్రికి 500 కి గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని పత్రాన్ని ప్రత్యేక అధికారి గాయత్రికి అందించారు. మరియుకారణంగా ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాను ప్రసాద్. మాజీ ఉప్పల్ సర్పంచ్ ఊరెల్ల సుధాకర్. నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య. బిజెపి మండల పార్టీ ఇన్చార్జి సోమనో ల్ల రామకృష్ణారెడ్డి, అంగన్వాడి టీచర్లు,సంపత్ కుమారి,పద్మ, ఆశ కార్యకర్తలు లావణ్య, సత్యమ్మ, పంచాయతీ కరోబార్, పద్మజ, మల్లేశం, డీలర్ శ్రీనివాస్, గ్రామ వివో ఏ గాయత్రి,మోహన్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గోపాల్ రెడ్డి, గోపాల్,శ్రీనివాస్,మల్లయ్య, ఏసు గ్రామస్తులు యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాలు మెగా వైద్య శిబిర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

బుట్టాయిగూడెం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం. విద్యా రోహిణి స్కూల్ ఆవరణలో భారతదేశ ప్రధానమంత్రి వర్యులు నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా.మమత మల్టీస్పెషల్టి హాస్పటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన



శిబిరాలను ప్రారంభించిన పోలవరం నియోజవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు... ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రపంచ నాయకుడు నిస్వార్థ కర్మయోగి ప్రధాని నరేంద్ర మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.., మీకు మంచి ఆరోగ్యం దీర్ఘాయువు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని.. ఆయన దూర దృష్టితో కూడిన నాయకత్వంలో దేశం శాంతి శ్రేయస్సు తో ప్రపంచ కేంద్రంగా ఉద్భవించింది అని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలియజేశారు.. ఈ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కారాటం సాయి కరాటం రెడ్డి బాబు బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ బిజెపి జిల్లా కార్యదర్శి మాలతీ బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ పోలవరం బిజెపి ఇంచార్జ్ కొండేపాటి రామకృష్ణ మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు అడపా నాగరాజు సత్యనారాయణ రాజు మరియు కూటమి మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# ఎంతో మంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు. తెలంగాణ గీతాలాపన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ, స్వాతంత్రం మన సొంతం కావడానికి ఎంతోమంది ఈ గడ్డమీద అసమాన త్యాగాలు చేశారన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర సంబరాలు జరుపుకుంటుంటే, హైదరాబాద్ ప్రజలు మాత్రం స్వేచ్ఛా స్వాతంత్రానికి పోరాడుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. నిజాం నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చైతన్యవంతులై సాయుధ రైతాంగ పోరాటం చేసి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ హామీల అమలుకు గ్రామాల్లో , వార్డుల్లో సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల నుండి 2 లక్షల 84 వేల లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి వివిధ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 1 కోటి 79 లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందారని, దీని వల్ల మహిళలకు 65 కోట్ల రూపాయల ఆదా అయ్యారని తెలిపారు. అదే విధంగా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ను అందించే దిశగా ఇప్పటికీ 1 లక్షా 20 లబ్ధిదారులను గుర్తించి 1 కోటి 73 లక్షల రూపాయల గ్యాస్ సబ్సిడీ అందించడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా సున్నా బిల్లు వచ్చిన లబ్ధిదారులకు ఆగస్టు వరకు 1 లక్షా 26 వేల వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని, విద్యుత్తు అందించిన డిస్కంలకు 12 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీల మేరకు 2 లక్షల రుణ మాఫీ మేరకు 1 లక్షా 9 వేల మంది రైతులకు 905 కోట్ల రూపాయల రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా 3,200 మంది చికిత్సలు చేయడం జరిగిందని దీనికి ప్రభుత్వం 4 కోట్ల 60 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా 1062 పాఠశాలలకుగాను 924 పాఠశాలల్లో పనులు ప్రారంభించి 792 పాఠశాలల్లో అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మిగతా పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయి. వీటికి 17 కోట్ల 23 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో 337 ఇళ్ళు దెబ్బతినగా ఒక్కో ఇంటికి 16,500 చొప్పున మొత్తం 55 లక్షల 60 వేల రూపాయలను తక్షణ సహాయం కింద అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారం కావాలని



ఆయన ఆకాంక్షించారు. కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సంఘం లక్ష్మి భాయ్ , కొత్తగడి సాంఘిక సంక్షేమ, సంగం లక్ష్మీబాయి, మైనార్టీ గురుకుల పాఠశాల, బండి వెనుకచర్ల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినిలకు సభాపతి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా జిల్లాలోని 278 మహిళా స్త్రీనిధి కింద సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 26 కోట్ల 76 లక్షల రూపాయలను, ప్రధానమంత్రి స్వానిధి కింద బ్యాంకు లింకేజీ కింద 15 కోట్ల రూపాయల చెక్కులను సభాపతి అందజేశారు. తెలంగాణ ప్రజాపాల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, పరిగి , తాండూర్, చేవెళ్ల శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి కి రాజీవ్ గాంధీ విగ్రహం మీద ఉన్నా అభిమానం తెలంగాణ కోసం అమర్లైనా వారిపై లేకపోవడంబాధాకరం



హన్మకొండ సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 17 మంగళవారం రోజున బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నకిలీ ఘండి ల మీద ఉన్న ప్రేమ తెలంగాణ ప్రజల విముక్తి కోసం రజాకార్ల తుపాకీ తూటలకుబలై పోయిన అమరులపై లేకపోవడం బాధాకరమని అన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్టం కు నాఖిలి రాజీవ్ ఘండి కి ఏమైనా సంభందం ఉన్నదా ఒక్కసారి రైపాల్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించవలచిన అవసరం ఉన్నదని అన్నారు తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసమైనా అమర్ల త్యాగలకు గుర్తుగా చాకలి ఐలమ్మ కాళోజి నారాయణ రావు శ్రీకాంత్ చారి లాంటి వారి విగ్రహం ఆవిష్కరణ చెయ్యాలచిన కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ గాంధీలైన రాహుల్ సోనియా ఘండి ల మెప్పుతో పాటే సీఎం పీఠం కదలకుండా ఉండడం కోసమే తెలంగాణ కు సంభందం లేని రాజీవ్ ఘండి విగ్రహం పెట్టడం ముమ్మాటికీ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని 1500 వందల మంది ఆత్మ బలిదానాలకు కారణం మైన రాహుల్ సోనియా మెప్పు కోసం రాజీవ్ ఘంది విగ్రహం పెట్టడం ముమ్మాటికీ తప్పని అన్నారు అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం జరుపకుండా ప్రజాపాలన దినోత్సవం దినోత్సవం జరుపడం చూస్తుంటే అసద్దీన్ ఒవైసీ కి రేవంత్ రెడ్డి ఎంత భయపడుతూ తెలంగాణ చరిత్ర తెలంగాణ యువత కు తెలవకుండా చెయ్యడం కోసం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ మేధావులు ఉద్యోగ నిరుద్యోగులు పత్రిక మిత్రులు అలోచించి కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపితంచేస్తేనే తెలంగాణ చరిత్ర తెలుస్తదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజునేత అన్నారు

## ఉద్యమ వీరులను స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినం..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :నిజాం సర్కార్ అరాచక పాలనకు చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, వాయువులు అందించిన వీరుల త్యాగాలను. స్మరించుకుంటూ తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్. కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ సందర్భంగా అంజయ్య నగర్ లో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, తదనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో కేంద్ర పర్యాటక శాఖ మరియు హోంశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో పాల్గొని, ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలే నిజాం నిరంకుశ సర్కారుపై యుద్ధం ప్రకటించి ,నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం సాగిస్తూ. కొడవళ్ళు, గుడ్డలు, కారం పొడిని హస్త్రాలుగా వాడి నిజాం పాలకులను, రజాకార్లను తరిమి తరిమి కొట్టి, భారత్ యూనియన్ లో హైదరాబాద్ సంస్థానం విలీనం చేసేలా నిజాం నవాబ్ గుండెల్లో దడ పుట్టించారని.సెప్టెంబర్ 17 తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ఉజ్వల ఘట్టమని తెలుపుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఉద్యమకారులను అణచివేస్తూ, వందలాదిమంది ప్రాణాలను బలి తీసుకుంటున్న సందర్భంలో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యానికి ఆదేశించి రజాకార్ల ఆగడాలను అరికట్టారని తెలుపుతూ. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత 13 నెలల 2 రోజులకు తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, వాయువులు పీల్చుకున్నారని ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ 'పోలో' ద్వారా హైదరాబాదులో నిజాం పాలనకు చరమగీతం పాడారు అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, శివ సింగ్ , మాన్యంకొండ సాగర్, ఆత్మారామ్, వరలక్ష్మి, పద్మ, రేఖ , సరోజ, గాయత్రి ,భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మనీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు..

## భారత్ ఐటిఐ లో జాబ్ మేళా.. 47 మంది ఎంపిక..




పొన్నూరుసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా నిడుబ్రోలు భారత్ ఐటిఐ కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు.2022-23 ఐటిఐ పూర్తి చేసిన 60 మంది విద్యార్థులు పైగా ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ వై. బాబ్జి ప్రసన్న కుమార్ తెలిపారు. ముఖ్య అతిథిగా జిల్లా సెలక్షన్ కమిటీ కన్వీనర్ రావి చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కోల్గేట్ మహీంద్రా, ఫైబర్ నెట్ ,పామోలి ,టి హెచ్ కె ,యూనిజిం కంపెనీల తరఫున ప్రతినిధులు పాల్గొని 47 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. గూడవల్లి ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ రావి శ్యాంప్రసాద్, కళాశాల సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 నందు శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## చెరుకు రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

### కృష్ణవేణి ఫ్యాక్టరీ డీజీఎం, ఏజీఎంలను కోరిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే డీజీఎం



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ డిజిఎం, కే జి ఎంలను మురళి పాండురంగారావు లను కోరారు. మంగళవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో కృష్ణవేణి చెరుకు రైతుల తో జోన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎం ఏజీఎం లతోపాటు కృష్ణవేణి పరిశ్రమ అధికారులు అడ్వైజర్ రామ్మోహన్ ప్రసాద్ నర్వ డివిజన్ మేనేజర్లు రాములు, హేమాద్రి ఆత్మకూరు ఏవో మన్సూర్ ఫీల్డ్ మెన్లు హాజరయ్యారు. చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజన్న వారితో మాట్లాడుతూ చెరుకు రైతుల సమస్యలైన కటింగ్ ట్రాన్స్పోర్ట్ అన్ని పోను టన్నుకు మూడు వేలు రూపాయలు ఇవ్వాలని మద్దతు ధర, రికవరీతో సంబంధం లేకుండా కోతలకు సరిపడే లేబర్ను తెప్పించి నిర్ణయించిన ధరలకే కోతలు చేయాలని డిమాండ్ చేశారు. విత్తనం బిల్లులు 45 రోజులలో రైతుల ఖాతాలో జమ చేయాలని అధికటన్నేజి వచ్చే విత్తనాన్ని రైతులకు ఇవ్వడం, వేరు పురుగును పూర్తిగా నివారించాలి, పై సమస్యలపై చర్చించి అధికారులు పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజన్న సందర్భంగా డీజీఎం ఏజీఎం మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి ఈ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు.రైతులు పై సమస్యలు తీరిస్తేనే చెరుకు పంట అభివృద్ధి అవుతుంది పై సమస్యలు పరిష్కారం చేయకుంటే నష్టాలతో చెరుకు పంట పండించలేము అన్నారు, ఈ సమావేశంలో కృష్ణవేణి చెరకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వాసారెడ్డి సహాయ కార్యదర్శి జి రవి ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రం, రంగారెడ్డి చంద్రసేనారెడ్డి మహేంద్ర చారి పి రవి, సుధాకర్ రెడ్డి, ధనుంజయ, అరుణ్ కుమార్, తిరుపతయ్య, జోన్ నాయకులు మేదరి రవి, వెంకటాచారి ఎం రాజు బాల చంద్రారెడ్డి, నల్లారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, గోవిందు, ఇంకా ఇతర గ్రామాల ముఖ్య రైతులు హాజరైనారు

## వైసీపీ మట్టి మాఫియా గట్లను తవ్విన వైనం

### -గండ్లు పడి నీట మునిగిన పొలాలు

### -మరమ్మత్తులు చేపట్టిన మంత్రి అనగాని సోదరుడు శివ ప్రసాద్





రేపల్లె సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : వైసీపీ మట్టి మాఫియా అక్రమ తవ్వకాలతో నియోజకవర్గంలోని చెరుకపల్లి, నగరం, నిజాంపట్నం. మండలాలలో పంట పొలాలు నీట మునిగాయి. అడ్డు అదుపు లేకుండా, పంట కాలువ గట్లు, చెరువులలోని మట్టిని యథేచ్ఛగా తవ్వటం తో కాలువలకు భారీ గండ్లు పడి ఆయకట్టులోని పంట పొలాలు నీట మునిగాయి. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమార్కులు మట్టిని తవ్వేశారు. అప్పటి అధికార పార్టీ నాయకుల అండదండలతో పగలు రాత్రి లేకుండా అక్రమ మట్టి వ్యాపారం యథేచ్ఛగా సాగింది. మట్టి మాఫియా ఇష్టానుసారంగా కాలువ గట్లను తవ్వేసి మట్టిని అమ్ముకోవడంతో ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు కాలువకు గండ్లు పడి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. వ్యవసాయ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి సమాచారం సేకరించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు టిడిపి నాయకులు శివ ప్రసాద్ కాలువగట్ల మరమ్మత్తులకు ముమ్మర ఏర్పాట్లు చేశారు. రెండు జెసిబిల సాయంతో గండ్ల పడిన కాలవలకు మరమ్మతులు చేశారు. భవిష్యత్తులో వర్షాలు సంభవించిన గట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. నగరం మండలం ఈదుపల్లి, మీసాల వారి పాలెం, మంతెనవారిపాలెం ఓల్డ్ కోర్స్ డ్రైన్ కు పడిన గండ్లను పూడ్చారు. కాలువ కట్టలను పటిష్ట పరచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన డ్రైన్ లకు సంబంధించి గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించి మరమ్మత్తులు చేయించారు. తెగిపోయిన కట్టలను పటిష్టపరిచేందుకు చర్యలు చేపట్టారు. డ్రైన్లు వెంబడి ఉన్న తూటి కాడ, గుర్రపు డెక్కులను తొలగించి నీటిపారుదలకు ఆటంకం లేకుండా చేశారు. భవిష్యత్తులో భారీ వర్షాలు సంభవించినా డ్రైనేజీలు కట్టడం తెగిపోకుండా పూర్తిస్థాయిలో బలపరచాలని అధికారులకు తగిన సూచనలు చేశారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు...



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అమరచింత మండల విశ్వకర్మ ప్రెసిడెంట్ వడ్ల గోపాల్, విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈశ్వరయ్య. చంద్ర శేఖర చారి ,దాసరపల్లి బ్రహ్మం, , వడ్ల బ్రహ్మం , వడ్ల నాగరాజు, కమ్మరి వెంకటేష్, అమరచింత మండల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విశ్వకర్మలు అయిన ప్రొఫెసర్ జయశంకర్, అమరుడు శ్రీకాంతాచారి కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విశ్వకర్మ లు వృత్తి పనులు లేక ఆర్థికంగా వెనుకబడిన వీరిని తెలంగాణ ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధికి ఆర్థికంగా ఆదుకోవాలని విశ్వకర్మ నాయకులు కోరారు..

# జూలపల్లి నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణం, వాగు పైన బ్రిడ్జ్ పనులు వెంటనే చేపట్టాలి

-హుస్సేన్ మియా వాగుపైన నూతన బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి
-జూలపల్లి నుండి పెద్దపల్లి డబుల్ రోడ్డు
-తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత
-రెండురోజుల్లో పనులు ప్రారంభించకపోతే నిరాహారదీక్షలకు చేపడతాం
-బీజేపీ సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్



జూలపల్లి, సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ, జూలపల్లి వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. పదేళ్లుగా జూలపల్లి మండల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లుగా పెద్దపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమై నరకప్రాయంగా మారిందని, తాము చేసిన ఉద్యమాల కారణంగా గత ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డు నిర్మాణానికై నిధులు మంజూరు చేశామని, గత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ భూమిపూజ చేపించినట్లుగా ఫోజులు ఇచ్చారని ఆరోపించారు. పదేళ్ళయినా పెద్దపల్లికి డబుల్ రోడ్డు, జూలపల్లిలోని వాగుపైన పాత బ్రిడ్జ్ సమస్యలు పరిష్కారం కావడం లేదని టీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టామని, స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు బాధ్యతలు చేపట్టి పది నెలలు గడుస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఈ రోడ్డు నిర్మాణం పనులకు అతీగతీ లేదన్నారు. కరీంనగర్ వెళ్లే జూలపల్లి ప్రధానరోడ్డులో ఉన్న హుస్సేన్ మియా వాగుపై ఉన్న బ్రిడ్జ్ యాభై ఏళ్ళు దాటిందని చిన్నపాటి వర్షానికే బ్రిడ్జ్ మునిగిపోతూ రాకపోకలు బంద్ అవుతున్నాయని, పాత బ్రిడ్జ్ స్థానంలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. మండలానికి ఉన్న రెండు ప్రధాన రోడ్లు అయిన పెద్దపల్లి రోడ్డు, వాగుపైన బ్రిడ్జ్ శిథిలమై, గుంతలమయమై గత పదేళ్లుగా ప్రజలు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారని ఆవేదన చెందారు.. రెండురోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా, వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా స్థానిక ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రెండు రోజుల అనంతరం మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని, పాదయాత్ర లు చేపట్టి, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి సైతం చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కంకణాల జ్యోతిబసు, తీగల అశోక్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్లు కొమ్మ ఐలయ్య, గుమ్మడి శంకరయ్య, పెద్దల్ల ఐలయ్య, కొల్లూరి స్వామి, మల్లారపు హనుమంతు, తోట చంద్రమౌళి, వెంకటేష్, మేరుగు కనకయ్య, దొడ్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో ప్రధాని జన్మదిన వేడుకలు



అమరచింత పవనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :భారత ప్రధాన మంత్రి, విశ్వ గురువు శ్రీ నరేంద్ర దాస్ దామోదర్ మోదీ పుట్టిన రోజు వేడుకలను హైదరాబాద్ లోని మలక్ పెట్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అరుణ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సైదాబాద్ లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహం లోని బాలికలకు మరియు మలక్ పెట్ బి బ్లాక్స్ లోని అంధుల బాలికల వసతి గృహంలోని బాలికల మధ్య కేక్ కట్ చేసి పండ్లు, ఫలహారాలు పంపిణి చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి ఈ సందర్భముగా శ్రీమతి అరుణమ్మ రవీందర్ రెడ్డి మరియు లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు రజాకార్ల నుంచి విముక్తి కలిగి స్వతంత్ర తెలంగాణగా ఆవిర్భవించిన రోజని, విశ్వబ్రాహ్మణులకి ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ విశ్వకర్మ పుట్టిన రోజని గుర్తు చేస్తూ ఇదే రోజు మన భారతావని కీర్తి ప్రతిష్టలని ప్రపంచం నలుమూలల వ్యాపింప జేసిన మహనీయుడు, భరత మాత ముద్దుబిడ్డ, భారత ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ పుట్టిన రోజుని గుర్తు చేస్తూ,ఆ మహనీయుడి పుట్టిన రోజుని ఈ చిన్నారుల ముందు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇట్లాంటి పుట్టినరోజులు ప్రధాని మోదీ మరెన్నో జరుపుకోవాలని కోరుతూ,భాగ్యనగరంలోని గణనాథుల నిమజ్జనం సందర్భముగా, ఆ ఉమా పుత్రుడి కృపాకటాక్ష్యాలతో మంచిగా చదువుకోవాలని చిన్నారులని ఆశీర్వదించారు.

## వరద బాధితులకు 1 లక్ష విరాళం



రేపల్లెసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :వరద బాధితులను మమ్ములనేని గోపి కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం సచివాలయంలో సచివాలయంలో సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం ఒక లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు అనేక స్వచ్ఛంద సేవా సంస్థలకు సంబంధించిన వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మమ్మలనేని గోపిపాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర




అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) :అమరచింత సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను మంగళవారం జరుపుకోవడం జరిగింది. మండల కార్యదర్శి అబ్రహం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో చిన్నా సన్న కార్ రైతులు భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నిర్విరామ పోరాటాలు చేసి ఆ రోజుల్లోనే 10 లక్షల ఎకరాలు పంచడం జరిగింది పదివేల గ్రామాలు విముక్తి చేయడం జరిగింది అప్పుడు నిజాం రాజు కలుగులో దాచుకోవడం జరిగింది ఈ దశలో రాజరికం కూలిపోతుందన్న దశలో సంస్థానాల విలీనం పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలోని సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది ఇది తెలిసిన నిజాం పటేల్ తొ యధాతదా ఒప్పందం చేసుకున్నాడు. తదానంతరం 1950 జనవరి 26 వరకు మీరు ఉస్మాన్ అలీ ఖాన్ పేరు మీదనే హైదరాబాద్ రాజ్యపాలన జరిగింది 1951 చివరి వరకు కమ్యూనిస్టులు సాయిధ పోరాటాన్ని కొనసాగించారు. ఆ తరువాత 1952 వరకు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం కొనసాగింది. తధానంతరం నిషేధం తొలగించిన తర్వాత ఎన్నికల్లో పాల్గొనగా కమ్యూనిస్టు పార్టీకి అధిక స్థానాలు గెలుచుకోవడం జరిగింది ప్రస్తుతం ఈ పోరాటానికి మతం రంగు పులిమి చరిత్ర ను వక్రీకరించే ప్రయత్నాలు జరిగినవి ఈ విషపూరిత మత విద్వేషాలను ఎండగట్టాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ కార్యదర్శి ఏ భాస్కర్ పట్టణ సహాయ కార్యదర్శి %ం%శ్యాంసుందర్ సహాయ కార్యదర్శి రఘు కే లక్ష్మీనారాయణ కుమార్ కే గీతమ్మ వరలక్ష్మి మల్లేష్ కొంకునం పల్లి వెంకటేష్ కృష్ణయ్య అంజి రాజన్న ఇబ్రాయిల్ జి బాలస్వామి కథలప్ప బాయ్ కాట్ తిరుపతి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : స్థానిక గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి తరువాత జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ, 1947 ఆగష్టు 15 రోజునుండి భారత దేశ ప్రజలు స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకుంటుంటె, తెలంగాణ ప్రజలు మాత్రం నిజాంల నిరంకుశ పాలన క్రింద నలిగిపోయారని, రజాకార్ల అకృత్యాలకు తెలంగాణ మహిళలు బలైపోయారని, అలాంటి సమయంలో భారతదేశ మొట్టమొదటి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న. ఆపరేషన్ పోలో చేపట్టి 17 నాడు నిజాంను గద్దెదించి, తెలంగాణ ప్రజలకు నిజాంనిరంకుశ పాలన నుండి విమోచనాన్ని కలిగించారని, కానీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా, ప్రజాపాలన దినోత్సవం గా జరపడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని, చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, రాష్ట్ర నాయకులు సుంకె రాజు నేత, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, గుళ్లపల్లి రాజ్ కుమార్, నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, వెంగళ బలరాం రెడ్డి, మోడం సదానందం గౌడ్, గంజి భస్కర్, సిద్దం శ్రీధర్, అనుముల్ల రాం రెడ్డి, కన్నూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ వాడకంలో 91 కేసులు నమోదు రూ 6,18 లక్షల అపరాధ రుసుములి.



రేపల్లె సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : నిజాంపట్నంలి:-విద్యుత్ విజిలెన్స్ విభాగం అధికారులు ఆధ్వర్యంలో నిజాంపట్నం మండలములోని మంగళవారం ఆకస్మిత తనిఖీలు నిర్వహించారు. బాపట్ల డివిజన్లోని విద్యుత్ సిబ్బంది 43 బృందాలుగా ఏర్పడి 26 78 సర్వీసులు తనిఖీ చేయగా 2403 గృహాలు,128 వాణిజ్య, 147 ఆక్వా సర్వీసులు తనిఖీ చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా 3 విద్యుత్ సౌర్యానికి 88 సర్వీసులు అనధికారంగా అదనపులోడు వాడుతున్నట్లు గుర్తించినట్లు విద్యుత్ అధికారులు చెప్పారు. మొత్తం 91 కేసులు నమోదు చేసి రూ 6,18 లక్షలు అపరాధ రుసుమం విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. ఆంజనేయులు, కె వి ఎల్ ఎన్ మూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు విజయ్, శ్రీనివాస్, పివిఆర్ మల్లికార్జున రావు, బి హరి ప్రసాద్, శ్రీనివాస రావు , డివిజన్ ఏ ఈలు విజిలెన్స్ ఏ ఈ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు నెలల పెండింగ్ వేతనాల జాప్యంపై.... 19న రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రి కార్మికుల పని బంద్

-పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి.
-వైద్య విధాన పరిషత్ డిసీహెచ్ఎస్ డాక్టర్ చైతన్య గౌడ్ కి నోటీసులు అందజేసిన ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు.




వనపర్తి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా, ఏరియా,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల పెండింగ్ వేతనాల చెల్లింపుల్లో కాంట్రాక్టర్ల అలసత్వం, ఏడు నెలల వేతన బడ్జెట్ విడుదలలో ప్రభుత్వ జాప్యంపై ఈనెల 19న ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పని బంద్ సమ్మె ను నిర్వహిస్తున్నామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ తెలిపారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో వైద్యశాఖ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ చైతన్య గౌడ్ కి 19న నిర్వహించే సమ్మె నోటీసులను ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ ప్రతినిధి బృందం అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-జిల్లా ఆస్పత్రి ఏరియా ఆసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రాలలోని పారిశుద్ధ్య భద్రత,రోగి సంరక్షణ,సూపర్వైజర్ కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించి కార్మికులను ఆర్థిక బాధల నుండి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీ నుండి ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రులు ఎదుట రోజు ఒక గంట విధులు బహిష్కరించి వివిధ రూపాలలో ఆందోళనలు నిరసనలు కొనసాగుతున్నాయని అయినా వైద్యశాఖ అధికారుల నుండి, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేని కారణంగానే ఈనెల 19న ఒక్కరోజు సమ్మెకు దిగుతున్నామని అన్నారు. వేతనాలు చెల్లించాలని సంబంధిత ఏజెన్సీలను కార్మికులు అడుగుతుంటే ప్రభుత్వం నుండి ఫిబ్రవరి నుండి దాదాపు 7 నెలలగా వేతనాల బడ్జెట్ విడుదల చేయలేదని అందుకే మేము చెల్లించడం లేదని దొంగ తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని గట్టిగా నిలదీసిన కార్మికులను వేధింపులకు గురి చేస్తూ విధులనుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. నెలల తరబడి వేతనాలు అందక పోతే కార్మికుల కుటుంబ పోషణ ఇతరత్రా అత్యవసర ఖర్చులు ఎలా అని ప్రశ్నించారు. మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు పెండింగ్ లో ఉన్న ఏడు నెలలకు వేతన బడ్జెట్ విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శ యం.డి.కుతూబ్, మెడికల్ యూనియన్ నాయకులు శ్రీను,నరసింహ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకల లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్.....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ మంగళవారం రోజున "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి. నేరెళ్ల శారద కి స్వాగతం పలికి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నేరెళ్ల శారద, జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్, అలాగే జిల్లా అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్. ఏటా సెప్టెంబర్ 17వ. తేదీని "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" గా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1948, సెప్టెంబరు 17న. రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ కోయ శ్రీహర్ష , పెద్దపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు , అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ (రెవిన్యూ), అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (స్థానిక సంస్థలు), డీసిపి చేతన, ఎసిపి గజ్జి కృష్ణ , జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 17న తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎంపీడీవో తహసిల్దార్ అగ్రికల్చర్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలపై అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రజాకారుల పరిపాలన ఆనాటి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను కలిసి వేసిందని అప్పటికప్పుడే సైన్యాన్ని పంపించి తెలంగాణను భారతదేశంలో విలీనం చేశారని అన్నారు. నేపథ్యంలో సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ తహసిల్దార్ రమేష్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు ఎస్సై సురేష్ అగ్రికల్చర్ ఏవో అరవింద్ తో పాటు పట్టణ ప్రజా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావులు త్యాగం చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది .....

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,
రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్.....





రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి కార్పొరేషన్ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరల... గడీల పాలన నుంచి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విమోచన చేశారన్నారు. అదేవిధంగా ఇక్కడున్న సింగరేణి ప్రాంతంలో ఉన్న ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తదనంతరం ఎందరో మహానుభావుల, యువకుల బలిదానాలను అర్థం చేసుకున్న సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. రజాకార్లు,దొరల పాలన నుంచి నిన్నటిదాకా గడియల పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రాంతాన్ని లక్షల, కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ లతో పాటు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సఫలమయామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. ఇదే క్రమంలో ఈ ప్రాంతంలో మరింతగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సంగం డెయిరీ రూ.50 లక్షల విరాళం.



పొన్నూరు సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం చేబ్రోలు వడ్లమూడి సంగం డెయిరీ నిధుల నుండి రూ. 50 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ విరాళాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పాలకవర్గం సభ్యులతో పాటు పొన్నూరు ఎమ్మెల్యే, సంఘం చైర్మన్ డేయిరీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అందించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



పొదిలి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : కొనకనమిట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నందు విశ్వకర్మ జయంతి వేడుకలనుఈరోజు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనకలమిట్ల తహసిల్దార్ ఆవుల సురేష్ జూనియర్ సహాయకులు వసంత సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ లు రమేష్, దిలీప్, నాగరాజా, జానయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం



నార్పల సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని సుల్తాన్ పేట అంగన్వాడి కేంద్రం 2లో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్త రేణుకా దేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాలను శుభ్రం చేశారు. పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం ఆయా పద్మజ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు



పొదిలి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : స్థానిక దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని వెంకట నరసింహారావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి కేక్ కట్ చేసి అనంతరం పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న నిరుపేదలకు భోజన పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, రాధా, ప్రసాద్, బ్రహ్మ రెడ్డి, గౌస్య, ఆంజనేయులు, శ్రీను, రంగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నార్పలలో స్వచ్ఛత హి సేవ



నార్పల సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : నార్పల మండల కేంద్రంలో ఎంపీడీవో దివాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రధాన రహదారి లో గాంధీ కూడలి వరకు సాగింది. ఇక్కడ మానవహారంగా ఏర్పడి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శైలజ రాణి, హెచ్ఎం రవి, కార్యదర్శి పరశురాం, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీలు దగ్ధం



రేపల్లె సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : పట్టణంలోని 24వ వార్డుకు నివాసముంటున్న షేక్ కరిముల్లా కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూరీలు పూర్తిగా దగ్ధమైంది. మంగళవారం పూరిల్లు ఉదయాన్నే నిప్పు అంటుకోవడంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు ఫోన్ చేశారు వెంటనే శాఖ ఇన్చార్జి అధికారి వై సాంబశివరావు ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు మంటలు పరిసర ప్రాంతాలకు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బాధితునికి సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిలోనట్టు ఆయన తెలియజేశారు రెవెన్యూ సిబ్బంది వెళ్లి బియ్యం నగదు అందజేశారు

# స్వచ్ఛభారత్ అందరి లక్ష్యం: ఆర్టీసీ డిఎం అజిత కుమారి.



పొన్నూరుసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని ఆర్టీసీ డిపోలో మంగళవారం రాష్ట్ర ప్రజా రవాణా విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతే సేవ పక్షోత్సవాల కార్యక్రమం జరిగింది. ఆర్టీసీ డిఎం అజిత కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిపో సిబ్బందితో కలిసి స్వచ్ఛతే సేవ పక్షోత్సవాల ప్రమాణం చేశారు. ప్రతి ఒక్కరు వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పిలుపును నెరవేర్చాలన్నారు.

# ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ పుట్టినరోజు వేడుకలు.



నార్పల సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని పూజిత ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు జాతీయ బీసీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాలసముద్రం సుధాకర్ నేతృత్వంలో పిల్లల సమక్షంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన శుభ సందర్భంగా కేకును కట్ చేసి, పిల్లలందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు జనార్ధన్, ఉపాధ్యాయులు చిల్లబండ్ల రాంబాబు, సాకే కుల్లాయప్ప, సుజాత, జయకృష్ణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలసముద్రం సుధాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీకి 74వ జన్మ దిన శు భాకాంక్షలు తెలుపుతూ మోదీజీ యొక్క సేవలను, పేదవారికి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వ స్కీముల గురించి మరియు నరేంద్ర మోదీ ప్రధాని స్థానానికి రావడానికి ఎదుర్కొన్న ఒడిదుడుకల గురించి తెలిపారు. నరేంద్ర మోదీ కి చిన్నపిల్లలంటే ఎక్కువ ఇష్టమని తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జనార్ధన్ మాట్లాడుతూ దేశ ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మనదేశంలో ఒక విజనరీ ఉన్న నాయకులలో నరేంద్ర మోడీ , అగ్రగన్యుడని తెలిపారు. మోదీ భారత్ వికసిత్, స్వచ్ఛభారత్ లాంటి గొప్ప గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నరేంద్ర మోదీ ,కి దక్కుతుందని తెలిపారు.



# పుట్టిన గ్రామానికి రుణం తీసుకున్న గ్రామస్తుడు.



పొన్నూరుసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో పురాతన బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించకపోవడంతో గ్రామానికి చెందిన పోకల ధర్మయ్య చిన్న కుమారుడు హైకోర్టు న్యాయవాది పోకల సుబ్బారావు బ్రిడ్జి శిథిలావస్థను గుర్తించి సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేసి అందంగా రంగులు వేయించాడు. ఈ బ్రిడ్జి దండమూడి ఆరమండ- కట్టెంపూడి ౦ ఆలూరు గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉండటం గమనార్హం.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

## జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించిన సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో సిహెచ్ వెంకటేశ్వర్లు తో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటి నిజాం పాలన నుండి జవహర్ లాల్ నెహ్రు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విముక్తి కల్పించారాని అన్నారు.తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ఒక ప్రత్యేకత ఉందని,ఎంతో మంది పోరాటాలు,త్యాగాల ఫలితంగా నిజాం నియంతృత్వ పాలన నుండి విముక్తి లభించిందని గుర్తు చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది గ్రామంలో వాడవాడలో తిరుగుతూ ర్యాలీ తీయడం పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి రేణు కుంట్ల పరమేశ్వరి అశోక్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులురామంచ ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు జనగాం సంతోష్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు అధ్యక్షుడుఆలేటి కుమారస్వామి, గీకురు గట్టుస్వామి, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు పిట్టల రాజకుమార్, పోగుల రాజ్ కుమార్,అంగన్వాడీ టీచర్స్ రేణు కుంట్ల సువర్ణ, చింత జయ, ఆశ వర్కర్స్ రేణు కుంట్ల శారద, రేణు కుంట్ల రమ, సిఏలు బుర్ర మమత,ఎర్ర ఆలియా, కారోబార్ శ్రీధర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామ సిబ్బంది మధు,అనిల్, చింటూ, ఐలయ్య, ఐలమ్మ, సరోజన, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కమన్పూర్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు...



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటును, నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు నిర్వహించాలని, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామపంచాయతీ శాలపల్లె లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల దండ వేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని, అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా సందర్భాన్ని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, పుట్ట మదన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య గ్రామంగా మారుద్దాం

## పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం



నార్పల సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గ్రామ పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామంగా మారుతుందని సిద్దరాచర్ల సర్పంచ్ సాకే రామాంజనేయులు తెలిపారు. మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచ్ కోరారు. బహిరంగ మలవిసర్జన ఒక సామాజిక దురాచారమని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. పరిశుభ్రతతో నే సంపూర్ణ ఆరోగ్యమని, అభివృద్ధికి చిహ్నమని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే కుళ్లాయప్ప, వైద్య సిబ్బంది ఫరీదా భాను, అమృతాంజలి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 20వ. డివిజన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇటీవల ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ప్రభుత్వానికి సంబంధించిన స్థలాలలో నిరుపయోగమైన భవనాలు ఉన్నట్లయితే వాటిని తొలగించి, ఆ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన నిర్మాణాలను చేపట్టడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 20వ. డివిజన్ రైల్వే స్టేషన్ సమీపంలో ఇటీవల ప్రారంభమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణానికి సమీపంలో అడ్డుగా ఉన్న నిరుపయోగమైన నిర్మాణాలను తొలగించాలని సంబంధిత అధికారులను సూచించారు. తద్వారా ఈ ప్రాంతంలో వర్తక, వాణిజ్య సంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే చిన్న చిన్న వ్యాపారులు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం స్థానిక ప్రజల ఎన్నో ఏళ్ల కల అని పేర్కొన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక దృష్టి సారించి, అధునాతన రీతిలో షాపింగ్ కాంప్లెక్స్ అందరికీ అవసరమయ్యే హంగులతో నిర్మిస్తామన్నారు. తద్వారా అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన నిర్మాణపు పనులు చేస్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కర్ర అనిల్ కుమార్ నియామకం.



రామడుగు,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కర్ర అనిల్ కుమార్ రెడ్డి తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినట్లు రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఎలిమినేటి సుమన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.. ఈ సందర్భంగా ఎన్నికైన కర్ర అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘాల ఐక్యవేదిక భవిష్యత్తులో చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకొని కుల బంధువుల కోసం తన బాధ్యతను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.. ఎన్నికైన అనిల్ కుమార్ రెడ్డిని రెడ్డి సంఘాల నాయకులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# మద్యం పాలసీలో గీత కార్మికులకు 10 శాతం కేటాయించటం హర్షణియం. కందుల.



పొన్నూరుసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో గీత కార్మికులకు 10 శాతం కేటాయించటం హర్షణియమని అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ మంగళవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ గీత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గీత కార్మికుల పడే ఇబ్బందులను చూసి నేడు గీత కార్మికులకు 10% మద్యం పాలసీలో రిజర్వేషన్ కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ 10% మద్యం పాలసీని 30 % గా మార్పు చేసి గీత కార్మికులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆదుకోవాలని ఆయన కోరారు. మద్యం పాలసీలో గీత కార్మికులకు సహకరించిన ఆంధ్రపదేశ్ రాష్ట్ర మంత్రులు కొణిదెల పవన్ కళ్యాణ్,నారా లోకేష్,కోల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్,నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవికుమార్ తదితర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రామడుగులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు...



రామడుగు,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ఆధ్వర్యంలో మొక్కలు నాటి స్థానిక మండల అభివృద్ధి భవన కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి ఎంపిఓ శేఖర్ మాజీ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్ గౌడ్ వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు కార్యాలయ సిబ్బంది అంగన్వాడి ఆశ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పులుమామిడి గ్రామంలో పాత పోచమ్మ గుడి దగ్గర వినాయకుని.. లడ్డు 86000..వేలం పాట పాడినయూత్..!!

## వినాయకుని కటాక్షంతో కష్టాలని తొలగిపోవాలి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని పులు మామిడి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల భాగంగా 11 రోజులు విగ్నేశ్వరుని సన్నిధిలో పూజలు నిర్వహించి వినాయకుని కటాక్షంతో నిండుగా కష్టాలు తొలగిపోవాలంటూ శ్రీ రామాంజనేయ భజన మండలి కమిటీ సభ్యులు యువతీ యువకులు అందరూ ఆనందచవలునిండుగా హిమగ్నమైన యువతి యువకులు.11 రోజులు పూల బుక్కలతోపూజలు నిర్వహించి ఉమ్మెత్త రాకంచెర్ల అంకితలతో పాటలు ఆడతో పాటలు పాడుతూ యువతీ యువకులు ఆనంద ఉత్సవాలతో సంతోషంగా పులుమామిడి గ్రామంలోని పాత పోచమ్మ గుడి మందిరం పక్కన ఉన్న మండపాన్ని నిర్వహించి చిన్న పెద్ద తేడా లేకుండా పూజ క్రమంలో నివసిస్తూ ప్రతిరోజు రాత్రి 8.గంటల నుండి రాత్రి12:00 గంటలవరకు భజన పాటలు నిర్వహించి కోలాటాలతో 11 రోజులు వినాయకునిసన్నిధిలో నిలిచిపోయారు.కార్యక్రమానికి శ్రీరామ భజన మండలి కమిటీ అధ్యక్షుడు.దామరగిద్ద శ్రీనివాస్., గ్రామ మాజీ ఉపసర్పంచ్ఊరెళ్ళ సుధాకర్.,,ఊరెళ్ళ గోపాల్.,దామరగిద్ద లక్ష్మణ్,వీరి ఆధ్వర్యంలో 11 రోజులు నిత్య పూజ నిర్వహించి. సోమవారం నాడు నిమజ్జనానికి గ్రామములో నుండి అత్యధిక జనముతో బయలుదేరిన యువతి. నిమజ్జనంసందర్భంగావిగ్నేశ్వర్ ఆధీనంలో3..లడ్డులను వేలం పాట నిర్వహించారు. సర్కార్ తవాలా మొట్టమొదటి లడ్డు కొన్న వారు నారే గూడెం పెద్ద గోవిందు61,000,.... రెండవ లడ్డు ఊరెళ్ళా కృష్ణ 15000, మూడవ లడ్డు. పస్సుల. సుదర్శన్. విగ్నేశ్వరుని వేలం పాటలు పాడిన సందర్భంగా వీరి ముగ్గురు మూడు లడ్డులను విగ్నేశ్వరుని దర్శనంతో వేల మంది బేలం పాటలు పాల్గొన్న సందర్భంగా లడ్డును వేలం పాటలో పాలు మంచిగున్నటువంటి. గోవిందు, కృష్ణ, దర్శన్, లడ్డు దొ దొరకడంమాఅదృష్టం అన్నారు.మధ్యాహ్నము మూడు గంటల నుండి విగ్నేశ్వరుని నిమజ్జనానికి తీసుకొని బయలుదేరినారు. జ్యోతి యువకులు ఆటోలు ఆడుకుంటూ పాటలు పాడుకుంటూ కోలాటాలు అమ్మలకు బయలుదేరినారు. ఈ విగ్నేశ్వరుని నిమజ్జనంలో పాలు పంచుకున్నటువంటి.మరియు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించినటువంటి. సోమనుల్ల రామకృష్ణారెడ్డి, జంజిల్ ర్రా కిష్టయ్య, పుల్లగూర్ల భీమ్ రెడ్డి, శ్రీనివాస్, నాగేష్, రాములు, శ్రీనివాస్, బంద య్య,బుచ్చయ్య,నరేష్,రవీందర్,మొగులయ్య, సాయికుమార్, రవీందర్, అంజయ్య, గోవింద్, గోవర్ధన్, శేఖర్ డీజే శేఖర్లు, అమ్మలు అక్కలు చిన్నారులు పెద్దలు అందరూ పాల్గొని నిమజ్జ కార్యక్రమం పూర్తి చేశారు.

# ఘనంగా నరేంద్ర మోదీ 74 వ జన్మదిన వేడుకలు

## -బిజెపి జిల్లా నాయకులు కంకణాల జ్యోతిభస్

## -మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్



జూలపల్లి,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామము లో భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్ని బీజేపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు కంకణాల జ్యోతిభస్, మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్ లు గ్రామము లోని వృద్దులకు అరటి పళ్ళ పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ ఇలాగే ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలి అని, ఆయన నాయకత్వం లో భారత్ అభివృద్ధి లో మరింత దూసుకు పోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సంకెండ్ల నర్సయ్య, వొదనాలా శేఖర్, బొజ్జ వెంకటేశం, బిళ్ళ రాజు, చిప్ప వెంకన్న, పెసరు స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

# గోదావరిఖనిలో గణపతి నిమజ్జనోత్సవ శోభాయాత్రలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి ,పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ....



సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గోదావరిఖనిలో గణపతి నిమజ్జనోత్సవ శోభాయాత్రలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి ,పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ఏ పని మొదలు పెట్టినా ముందు గణపతి దేవుడిని మొక్కుకుంటాము. గణపతి దేవుడు నా ఇష్టమైన దేవుడు. చిన్నతనంలో పరీక్షలు రాసేముందు గణపతి దేవుడికి పూజలు చేయడం నా కుటుంబ సభ్యులు నేర్పించారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతాం, గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్ని అప్పులు చేసి ఆర్థికంగా నష్టం కలిగించినా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల కోసం పనిచేస్తున్నాము అని, గణపతి దేవుడి ఆశీర్వాదంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రజా పాలన సాగిస్తున్నాము, ఇందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని అన్నారు. గోదావరిఖనిలో గణనాథుడి నిమజ్జనోత్సవ శోభాయాత్ర కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం ఆనందంగా ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,కార్పొరేటర్లు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలి....

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందుతాయి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ పెద్ద బోకర్స్ అని విమర్శించారు. పేదల పక్ష నా కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఏకకాలంలో ,రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. అందని వాళ్లకు కూడా అందుతాయి 2014 సంవత్సరంలో ఏర్పాటు అయినా టిఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని రైతులకు మోసం చేసిందని, బిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతులకు రక్తాన్ని తాగారని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. అనంతరం రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో నిర్వహించిన, విశ్వకర్మ పూజలలో స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ అభివృద్ధితో పాటు అందులో పని చేసే అధికారులు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని పూజించారు. అనంతరం అధికారులను, ఉద్యోగులను కలిసి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఉద్యోగుల విషయంలో



సానుకూలంగా ఉండాలని సూచించారు. ప్లాంటు మనుగడకు ఐక్యతగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవరం పర్మినెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్పొరేటర్ మహంకాళి స్వామి ,కార్పొరేటర్ ముస్తఫా, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజ్ కుమార్ , యువజన కాంగ్రెస్ నాయకులు వాసు, యూనియన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



చొప్పదండి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం రోజున నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వంలోనే సుపరిపాలన అందిస్తున్నామని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగులను లబ్దిదారులకు అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజరెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, పెరుమండ్ల గంగయ్య,మండల కాంగ్రెస్ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# వేడుకగా ప్రధాని నరేంద్ర మోదీ 74 వ జన్మదిన వేడుకలు



నందలూరు,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ఉమ్మడి కడప జిల్లా, నందలూరు మండలంలో ఎన్డీఏ కూటమి నాయకులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ 74 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నందలూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన పిలుపుమేరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొని రోడ్లు శుభ్రపరిచే కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు, ఏద్దల సుబ్బరాయుడు, యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, నాగోతు రమేష్ నాయుడు, ఎద్దల విజయసాగర్, జంగం



శెట్టి సుబ్బయ్య, డాక్టర్ అరిగె రాం ప్రసాద్, మురళి, మోడపోతుల రాము, మస్తానయ్య, ఆదినారాయణ, హిమగిరి, మున్వర్ భాషా, గంగాధర్ ,మహబూబ్ బాషా, సర్దార్ బాషా, సాయినాథ్, రాము,హరి లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు అహమ్మద్ ఎంపిక

## స్టాండ్ బై గా ముబారక్ ఎంపిక



స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ క్రీడల్లో భాగంగా ఎస్ జీ ఎఫ్ అండర్ 19 విభాగంలో క్యారమ్స్ పోటీల్లో నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. అహమ్మద్ ఉమ్మడి కడప జిల్లా స్థాయి పోటీలలో జరిగిన పోటీలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసులు,ఫిజికల్ డైరెక్టర్ ఎస్ .క్రిష్ణయ్య,అసిస్టెంట్ హెడ్ మాస్టర్ షేక్. రౌఫ్ బాష తెలిపారు. ఇటీవల కడప బాలికల జూనియర్ కాలేజీ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అహమద్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు అని ఇతనితో పాటు పాఠశాల లో ఎస్. ముబారక్ అనే విద్యార్థి స్టాండ్ బై గా ఎంపిక కావడం హర్షనీయమని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన అహమ్మద్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వీరికి అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛ కొర్లకోట అందరి బాధ్యత




ఆమదాలవలస. సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మంగళవారం స్థానిక కొర్లకోట పంచాయతీలో సర్పంచ్ ప్రతినిధి సనపల అప్పలనాయుడు, ఎంపీటీసీ అన్నపు భాస్కర రావుల ఆధ్వర్యంలో స్వచ్ఛ కొర్లకోట స్థానిక హై స్కూల్ నుండి ర్యాలీ ప్రారంభించి గ్రామస్తులందరకు అవగాహన కల్పిస్తూ, మానవహారం నిర్వహించడం అయినది. అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆమదాలవలస సాధ్యపడుతుందని ఈవోపీఆర్డి గోవిందరావు తెలిపారు. గ్రామంలో మహిళా సంఘాలు, పెద్దలంతా బాధ్యత తీసుకొని స్వచ్ఛ కొర్లకోటకు సహకరించాలని ఏ.పీ.ఎం. పైడి కూర్మారావు సూచించారు. గ్రామ పరిసరాలు జనావాసాల్లో మురికి , చెత్త,పెంట కుప్పలు లేకుండా ప్రతి కుటుంబం స్వచ్ఛత పాటిస్తూ, స్వచ్ఛ కొర్లకోటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాగర్ తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ ,సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వెలుగు, ఐసిడిఎస్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



కోట్ పల్లి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయ ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో డానియల్. పంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శి. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల ఎదుట స్థానిక పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు కోట్ పల్లి ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా కోట్ పల్లి మాజీ ఉపసర్పంచ్ సంగయ్య స్వామి ఎంపీడీవో కార్యాలయంకు సౌండ్ బాక్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వర్. సిపిఓ అశోక్. ఎంపీడీవో డానియల్. ఎంఈఓ చంద్రప్ప. సమ్మయ్య. తదితరులున్నారు.

# కరాటే పోటిలో ప్రతిభ కనబరిచిన ఎస్.వి.జె.సి కళాశాల విద్యార్థి



కరీంనగర్,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 15వ తేధిన అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ టోర్న మెంట్లో బాగంగా కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర బాలుర జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి శిలవేరు పవన్ కుమార్ అండర్ 17 విభాగంలో పాల్గొని ఇండివిజువల్ కోటాలో తగిన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం, కుమిటి విభాగంలో ప్రథమస్థానాలు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు పవన్‌కుమార్ని అభినందించారు. చదువుతో పాటు ఆత్మరక్షణకు ఇలాంటి, కరాటే కుమిటీలు దోహదపడుతాయని మరియు విద్యార్థికి శిక్షణ ఇచ్చిన కరాటే ఉపాధ్యాయున్ని తగిన ప్రోత్సాహం అందించిన విద్యార్థి తల్లి దండ్రులను కలశాల యాజమాన్యం అభినందించారు.

# నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు. నిర్వహించడం నవాబు పేట్మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : నవాబ్ పేట్ మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ పతాకకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వేంకట్ రెడ్డి ,కొండల్ యాదవ్,ప్రభాకర్ రెడ్డ, రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ ,శ్రీనివాస్ రెడ్డి , ఉపేందర్ రెడ్డి , మండలశివప్రసాద్ ,మహేందర్ రెడ్డ,శబరి , ఎజన్,శేఖర్ , శ్రీనివాస్గోపాల కృష్ణ ,యాదగిరి ,మల్లేష్ ,ప్రభాకర్ రెడ్డి ,బాల్ రెడ్డి ,మల్లేష్,ఉషయ ,జాఫర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కాకుమాను గ్రామంలో ఇంటి పట్టాలు పంపిణీ



కాకుమాను సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : మండల కేంద్రం కాకుమాను గ్రామంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు ఇంటి పట్టా ను మంగళవారం అందచేసినట్లు హౌసింగ్ ఎ ఇ మారుతీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి,జనసేన పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు ,మండల సెక్రెటరీ రెడ్డి నాగరాజు ,జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్ ,హౌసింగ్ డిఓ , ఎంఆర్ఓ బి.వెంకటస్వామి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నాగల్ కడుమూరులో వినాయకుని దర్శించుకున్న అమ్మపురం దొర శ్రీరాం భూపాల్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : అమరచింత మండలంలోని నాగల్ కడుమూరు గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో పాల్గొని అమ్మాపురం దొర శ్రీరాం భూపాల్ మంగళవారం గణపతి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్ రెడ్డి, మహమూద్ శ్రీరామ్ భూపాల్ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. దొర తో తోపాటు వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబుఖాన్ వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోసిరి గారి విష్ణు వెంకటయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం: ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం,సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు స్వాధీనప రచుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సదరు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దాడులలో లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పెదనందిపాడు మండలంలో విద్యుత్తు సరఫరా నిలిపివేత

కాకుమాను సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : మండల కేంద్రం పెదనందిపాడు సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న పెదనందిపాడు,నాగులపాడు,అన్నపర్రు,కొప్పర్రు,రాజుపాలెం,పాలపర్రు,అన్నవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎ ఇ బి.వీరాంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 09-00 గంటల నుంచి మధ్యాహ్నము 02-00 గంటల వరకు 11 %ఖ ఎ% విద్యుత్ లైన్ ల మరమ్మత్తులు మరియు ట్రీ కటింగ్ పనుల నిమిత్తం విద్యుత్ నిలిపి వేయబడును అన్నారు. కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరడమైనది అన్నారు.

# జిల్లా ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు. జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈ రోజు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం పైన జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ జిల్లా ప్రజలందరికీ, పోలీస్ సిబ్బందికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేయండి జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి , ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్ , ఏవోజోతిర్మనీ , జి ఎస్ బి ఇన్స్పెక్టర్ డివిబి రాజు , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ ఆంజనేయులు , ఆర్ ఐ లు అంజాత్ పాషా, డేవిడ్ ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం ఘనంగా చేసిన హనుమకొండ ఎస్ సి మోర్చాలి



హన్మకొండ సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 17 హన్మకొండ జిల్లా కేంద్రం లోని ఎస్ సి మోర్చా ఇంచార్జి డా జాడి రామరాజు నేత పిలుపు మేరకు హన్మకొండ ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ ఎస్ సి మోర్చా నాయకులు వడ్డేపల్లిలో ఓయాసిస్ అనాథ ఆశ్రమం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిని చేసిన బీజేపీ ఎస్ సి మోర్చా నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనుమకొండ ఎస్సి మోర్చా అధ్యక్షులు తాడెం రాజేందర్, మాట్లాడుతూ దేశం లో నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దళిత బహుజన వర్గాల అభివృద్దె ధ్యంగా పని చేస్తున్నారని అదేవిదంగా కరోనా వచ్చిన నాటినుండి నేటి వరకు అందరికి ఉచిత బియ్యం ఇస్తున్నది బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వంకాబట్టే దేశ ప్రధాన మంత్రి జన్మదినకార్యక్రమం చెయ్యడంఅదృష్టం గా బావుస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు ఎలగొండ శివ, ప్రధాన కార్యదర్శి నల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి బరిగెల పినొకర్ బాబు, జిల్లా నాయకులు గడ్డం కిరణ్, వస్కుల భాస్కర్, జిల్లా నాయకులు ధారంగుల రాజేష్ గారు పిల్లలకు పండ్లు పంపిణీ చేసి ప్రధానమంత్రి గారికి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది.

# విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.



కన్నాయిగూడెం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 17 మంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దట్టమైన అడవి ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గిరిజన పిల్లలను విద్యావంతులుగా చేయడానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు. మంగళవారంకన్నాయిగూడెం మండలం బంగారు పల్లిలో 13 లక్షల 50 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన కంటినైనర్ ప్రభుత్వ పాఠశాలను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్, నల్గొండ, ఖమ్మం నియోజకవర్గం టీచర్స్ శాసన మండలి సభ్యులు నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయడానికి కేంద్ర అటవీశాఖ నిబంధనలు ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయలేకపోతున్నామని, దీంతో ఎలాగైనా గిరిజన బిడ్డలకు విద్యను అందించాలని ఉద్దేశంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో మరో రెండు మూడు చోట్ల ఇలాంటి పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయిపోయిందని, వందలాది ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల మేరకు అన్ని సంక్షేమ పనులను అమలు చేస్తున్నామని, ఇచ్చిన హామీలను కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బాబా సాహెబ్ గీతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డి ఈ ఓ పాణిని, మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్, ఎం పి డి ఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి లో ఘనంగా జరుపుకున్న విశ్వకర్మ పూజ...



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : రామగుండం ఎన్టిపిసి ప్లాంట్,తెలంగాణ ప్లాంట్ లో విశ్వకర్మ పూజను ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, హవాన్, జనరల్ మేనేజర్ ఏ.కె. త్రిపాఠి, ఎస్.కె. సహా ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రామగుండంలో కేదార్ రంజన్ పాండు తన ప్రసంగంలో, పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు , ఇది మనమందరం విశ్వకర్మను గౌరవించటానికి, అతని ఆశీర్వాదాలను పొందటానికి, శాంతిని పొందటానికి ఒక సందర్భం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అభివృద్ధి , శ్రేయస్సును కోరుకుంటున్నాము. ఈ సందర్భంగా, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులందరి కోసం ఒక భండారా నిర్వహించబడింది, సమైక్య స్ఫూర్తిని పెంపొందించింది. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, ఐఎన్టీయూసీ సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా, ఎడ్ అఫ్ హెచ్ ఆర్, పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు గణేష్ ఉత్సవ మూర్తులను సాగనంపిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : గోదావరిఖని సామూహిక నిమజ్జనం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ గణేష్ ఉత్సవ మూర్తులను ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని గోదావరి నది బ్రిడ్జి వద్దకు వచ్చిన వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు. అనంతరం నవరాత్రి ఉత్సవ నిర్వాహకులను ఆత్మీయంగా పలకరించారు. ప్రశాంతంగా నిమజ్జనం జరిగే విధంగా సూచనలు ఇచ్చారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా బ్రిడ్జి వద్ద పరిశీలించారు. అనంతరం గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు విషయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ లో ఉన్న సీసీ కెమెరాల పనితీరును ఆమె పరిశీలించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## బిస్వచ్ఛతా హీ సేవ అవగాహన ర్యాలీ



కాకుమాను సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : మండల కేంద్రం కాకుమాను గ్రామంలో ఇ ఒ పి ఆర్ డి జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశోరం సిమెంట్ కర్మగార విశ్వకర్మ పూజలో కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి ...



రామగుండం ఎప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : కేశోరం సిమెంట్ కర్మగార పరిధిలోని మైన్స్, సివిల్, వర్క్ షాప్, ప్యాకింగ్ ప్లాంట్లలో జరిగిన విశ్వకర్మ పూజలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి అన్ని డిపార్ట్మెంట్లలోని విశ్వకర్మ పూజలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనరల్ సెక్రెటరీ మాదాసు శ్రీనివాస్, ఎర్రం స్వామి, బత్తిని సతీష్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వేల్పుల సంపత్, బైరి రామకృష్ణ, కొమ్ము శ్రీను, ముల్కనూరి శ్రీధర్ ,కొండ సతీష్, తీగల తిరుపతి, సాదిక్ శ్రీధర్ ,మంత్రి రాంచందర్ ,ఎలుక సంతోష్ గౌడ్, రమేష్ ,కలవేన స్వామి, కంపెల్లి సుధాకర్ తో పాటు అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ పర్మినెంట్ కార్మికులు పాల్గొన్నారు.

## భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన పోరాటం,

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం..




రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎంసిపిఐ(యు)ఆధ్వర్యంలో ఆల్విన్ క్రాస్ రోడ్డు నుంచి మియాపూర్ క్రాస్ రోడ్డు అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన ప్రపంచం గర్వించదగ్గ పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని అన్నారు. నాటి హైదరాబాద్ స్టేట్ నిజాం సర్కార్ ఆగడాలను ఎండగడుతూ గ్రామాలలోని పటేల్ పట్వారి జాగిర్ధర్ జమీందారులకు వ్యతిరేకంగా ఒడిసెలు చేతబట్టి ప్రజలు తిరుగుబాటు పోరాటాన్ని చేశారని ఈ పోరాటానికి నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం భీమిరెడ్డి నరసింహారెడ్డి మద్ది కాయల ఓంకార్ లక్ష్మక్క రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలమ్మ మల్లు స్వరాజ్యం లాంటి యోధులు పోరాడారని తెలియజేశారు. వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి నిజాం పాలనకు గోరి కట్టడానికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా తిరుగుబాటుతో భూస్వాముల భూములను 10 లక్షల ఎకరాలను ప్రజల పంపిణీ చేయబడ్డదని 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా పరిపాలన చేయబడ్డాయని ఈ మహోతర పోరాటంలో 4,000 మంది అమరులు వీరమరణం పొందాలని గుర్తు చేశారు. 1946 నుండి 1951 వరకు జరిగిన ఈ పోరాట ఘట్టాలు చరిత్రలో లిఖించదగ్గదని గుర్తు చేశారు. పోరాటంతో సంబంధం లేని వారు ఈరోజు ప్రజా పోరాటానికి పార్టీల రంగు పూస్తున్నారని ప్రజల చరిత్రకు పార్టీల రంగు పూస్తే అది మాసిపోదని హెచ్చరించారు. ఈరోజు దశాబ్దాల తెలంగాణలో పరిపాలన చేస్తున్న పాలక దోపిడి వర్గ పార్టీలు ప్రజలను మోసం చేయడానికి అనేక కుల మత ప్రాంతీయ అసమానతలను రేపుతున్నాయని వాటి ఎడల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారిని ప్రశ్నించాలని అన్నారు. నేటికి రాష్ట్రంలో సాగు భూమిలేని వ్యవసాయ కూలీలు ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు లక్షల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వ భూములు వారికి పంచాలని ప్రభుత్వ భూములను వేలం వేయుట కార్పొరేట్ విదేశీ పెట్టుబడులకు దార దత్తం చేయుట లాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు చేస్తే ఎం సి పి ఐ యు ఆధ్వర్యంలో ప్రజా పోరాటాల ప్రతిఘటన ను ప్రభుత్వాలు చావి చూడవలసి ఉంటుందని హెచ్చరించారు నాటి పోరాట స్ఫూర్తితో తెలంగాణలో స్వేచ్ఛ హక్కుల కోసం మరింత పోరాడుతామని గుర్తు చేశారు.

### ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి

సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం సుకన్య,తాండ్ర కళావతి కమిటీ సభ్యులు అంగడి పుష్ప,కర్ర దానయ్య బి విమల మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు జి శివాని వి అనిత, బుసాని రవి,ఎన్ నాగభూషణం,శంకర్, మరియు డి శ్రీనివాసులు,చైతన్య,అమీనా,టి నర్సింగ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసినా సిఎం రేవంత్ రెడ్డి....

**-తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గుచేటు....**

**-ఢిల్లీ పేదల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు...**

**-కెసిఆర్ కేటీఆర్ విమర్శించడమే రేవంత్ రెడ్డి పని**

**- మాజీ మంత్రి కొప్పుల....**




రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం క్యాబినెట్ తీర్మానం చేసిన స్థలంలో ,రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కించపరచాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంతో కానీ తెలంగాణ ప్రజలతో కానీ ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని, సచివాలయం ఎదుట ఎర్పాటు చేయడం తెలంగాణ ప్రజల మనోబావాలను దెబ్బతీయడమే అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర సీఎం రేవంత్ రెడ్డి తెలియదన్నారు. తెలంగాణ సచివాలయాన్ని కెసిఆర్ ఎంత బ్రహ్మాండంగా నిర్మాణం చేశారని, సచివాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతోపాటు అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం నాటి క్యాబినెట్ తీర్మానం చేసిందని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచారన్నారు. కెసిఆర్ కేటీఆర్ ను విమర్శించడం బూతులు తిట్టడం రేవంత్ రెడ్డి పని అని సిఎం విధి రౌడీలా, గల్లి లీడర్ లగా ప్రవర్తిస్తున్నరని విమర్శించారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు.గతంలో సోనియాగాంధీని తెలంగాణ బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టాడు.ఇప్పుడు వాటిని కప్పిపుచ్చుకోవడానికి రాజీవ్ విగ్రహం పెట్టాడన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలను గౌరవించాలని లా అండ్ ఆర్డర్, అభివృద్ధి

**రైతు సంక్షేమం కొరకు పెద్దపీట వేశారన్నారు.**

తొమ్మిది నెలలుగా ఇచ్చిన మాటలు, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం రేవంత్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు. కేవలం కెసిఆర్, కేటీఆర్ లను అన్న తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఆయన డైరెక్షన్లో పనిచేస్తున్నాడని చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర జీవన స్థితిగతులు రేవంత్ రెడ్డికి తెలియని తెలంగాణ వ్యతిరేకి అయిన రేవంత్ రెడ్డి ,రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరో మారు తెలంగాణ వ్యతిరేకిగా నిలిచారన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం ఎంపిక చేసిన స్థలంలో ,రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ విమోచనం

## జీడి మల్లేష్ బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి ఎంతోమంది అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రానికి విమోచన లభించిందని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జమ్మికుంట పట్టణంలోని బిజెపి కార్యాలయం దగ్గర కార్యకర్తలతో కలిసి మల్లేష్ జాతీయ జెండా ఎగరవేసారు. అనంతరం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ భారత్ దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్రం వచ్చి దేశం మొత్తం సంబరాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం (హైదరాబాద్ సంస్థానం) ఆనాడు నిజాం నవాబు పరిపాలనలో ఉన్నదని గుర్తు చేశారు. నిజాం రాజు తన ప్రత్యేక సైన్యాన్ని (రజాకార్) ఏర్పాటు చేసుకొని దానికి కాసిం రజ్వీ అనే ఒక నరరూప రాక్షసుడిని నాయకుడిని చేసి అతని ఆధ్వర్యంలో తెలంగాణలో మహిళ పైన అత్యాచారాలు చేయడం, మహిళలను వివస్త్రలను చేసి బతుకమ్మ ఆడించడం, దోపిడీలు చేయడం, చిన్న పెద్ద తేడా లేకుండా క్రూరంగా హింసించడం జరిగిందని గుర్తు చేశారు. నిజాం దుర్మార్గపు పరిపాలనకు వ్యతిరేకంగా ఎంతో మంది ఉద్యమించి అమరులు అయ్యారని అన్నాడు. ఆనాడు భారత దేశ హోంశాఖ మంత్రిగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు ఈ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఈరోజు స్వేచ్ఛ వాయులు పిలుస్తున్నారంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క కృషి అని, అతనిని తెలంగాణ ప్రజలు ఎప్పుడూ స్మరించుకోవాలని మల్లేష్ సూచించారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం పరిపాల నుండి ఈ ప్రాంత ప్రజలకు విమోచనం జరిగిన ఈరోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు జరిపించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఏర్పడితే తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత,టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో వుండి అధికారిక ఉత్సవాలు జరపకుండా ఈ ప్రాంత ప్రజలను అవమానపరచారని ఆక్రోసించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వాని సెప్టెంబర్ 17 న అధికారికంగా ఉత్సవాలు జరిపించాలని డిమాండ్ చేశాడని, కానీ అతను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించడం దురదృష్టకరమని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా ఎంఐఎం పార్టీకి భయపడి, కొన్ని వర్గాల సంతృప్తికరణ కోసం తెలంగాణ ప్రజలను అవమానించారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికాల స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, పత్తి జనార్ధన్ రెడ్డి, ఉడుగుల రవికుమార్, గర్రెపల్లి నిరుప రాణి, ఎండి రజియా, రాపర్తి ప్రవీణ్, మాదాడి సమ్మిరెడ్డి, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, తాళ్లపల్లి తిరుపతి, యాంసాని సమ్మయ్య, కేశ స్వరూప, కనమల లక్ష్మి, కోండ్ల సులోచన, మిల్ పూరి రాజు, మోతే అర్జున్, వోల్లాల రాకేష్, తదితరులు పాల్గొన్నారు

## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు....



రామగుండం సెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఆర్ఐ దామోదర్,ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనర్ ఆఫీసులో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంసెప్టెంబర్ 17 (జనం రిపోర్టర్) : సైబరాబాద్ సీపీఓలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో సీపీ అవినాష్ మొహంతి జెండా ఆవిష్కరించారు 17 సెప్టెంబర్ 2024, గంభీరమైన మరియు దేశభక్తి వేడుకలో, ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జడ్. సిపి (ట్రాఫిక్) డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్., సైబరాబాద్ క్రైమ్స్ డిసిపి కె. నరసింహ, ఎస్ బి డిసిపి సాయి శ్రీ, వే సి ఎస్ వే డిసిపి సృజన కర్ణం, ఎకనామిక్ ఫ్రెండ్స్ వింగ్ డిసిపి

కె. ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డిసిపి శ్రీబాలాదేవి, లాండ్ ఆర్డర్ డిసిపి లు మాదాపూర్ డిసిపి

డాక్టర్. జి,వినీత్ కుమార్ ఐపీఎస్., మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఐపీఎస్., బాలనగర్ డీసీపీ కెసురేష్ కుమార్, ఐపీఎస్ ., శంషాబాద్ డిసిపి బి,రాజేష్, డిసిపి రాజేంద్రనగర్ సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ఏడీసీపీ (అడ్మిన్) రవిచందన్ రెడ్డి, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్ రావు, హెచ్‌క్యూఆర్ఎస్ ఏడీసీపీ షమీర్ ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సెక్షన్ సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 11,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com